# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 22, మార్చి 2025 16 పేజీలు






## గ్రామాలలో తాగునీటి పనుల మరమ్మతులకు రూ.5.10 కోట్లు విడుదల

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 21

వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకుగాను, తాగునీటి బోర్లు, చేతిపంపులు, పైపులైన్లు, తాగునీటి ట్యాంకుల మరమ్మతు కు గాను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 827 తాగునీటి పనులు

2లో...

## పన్ను వసూళ్లు.. వేగవంతం







**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** గడువు సమీపిస్తుంది. కోట్ల రూపాయల పన్ను వసూలు జరగాల్సి ఉంది. ప్రభుత్వము, ఉన్నత అధికారుల నుండి ఒత్తిడి అధికమైంది. మున్సిపాలిటీలకు ఆదాయ వనరులు అవసరం ఉండడంతో పన్ను వసూలు చేయాలని అధికారులు పదేపదే చెప్తున్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు మున్సిపాలిటీల్లో పేరుకుపోయిన పన్ను వసూలు బకాయిల పై అధికారులు దృష్టి సారించారు. పన్ను వసూళ్ల వేగవంతం చేశారు. ఈనెల 31 నాటికి బకాయి పడ్డ పన్నులను వసూలు చేసేందుకు మున్సిపాలిటీలలో అధికారులు  సిబ్బంది అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. మార్చి నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది. దీంతో పురపాలక సంఘాల పరిధిలోని పలు విభాగాల ఉద్యోగులు సిబ్బంది పన్ను వసూళ్లపై ఫోకస్ పెట్టారు.

2వ పేజీలో..

- ఈనెల 31 తుది గడువు
- అమలుకు నోచని డిజిటల్ నెంబర్లు
- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకుల సాధనకు కొనసాగుతున్న అభిప్రాయ సేకరణ
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు

ముందు నుంచే వసూలు చేయకపోవడంతో బకాయిలు పేరుకుపోతూ వచ్చాయి. ఒక్కసారిగా ఒత్తిడి పెరగడంతో సిబ్బంది ఒకవైపు అధికారులు మరోవైపు పరుగులు పెడుతున్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. పలు మున్సిపాలిటీలలో నూరు శాతం పన్ను వసూలు అయింది. వసూలు కావలసిన మున్సిపాలిటీలలో ఈనెల 31 లోపు నూరు శాతం వసూలు చేసేందుకు సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. గతంలో మార్చి నెలలో ప్రభుత్వము రాయితీలు ఇస్తుండడంతో పన్ను చెల్లింపుదారుల్లో అప్పుడే చెల్లించి రాయితీ పొందుదాం అన్న భావన ఏర్పడింది. భువన్ యాప్ ద్వారా కచ్చితంగా ఇళ్ల కొలతలు తీసి ఆస్తి పన్ను తిరిగి మదించడంతో పన్ను పెరిగింది. ఈ తరహా లో సుమారు 70!! వరకు యజమానులు ఉండటం గమనించదగ్గ విషయం.

## అంతిమ.. కష్టాలు



### వైకుంఠ దామాల్లో కొరవడిన సౌకర్యాలు

- -కరువైన నిర్వహణ
- -బూడిద పాలు అవుతున్న ప్రజాధనం
- -పట్టించుకోని అధికారగణం
- -సామాన్య ప్రజలకు తప్పని ఇక్కట్లు



2 లో..



**భువనగిరి, ప్రభాతవార్త :** ఆకరి మజ్జిలిలో అంతిమ కష్టాలు తీర్చాలనే మహోన్నత లక్ష్యంతో నిర్మించిన వైకుంఠ దామాల్లో నిర్వహణ లోపం లోపబూయిష్టంగా మారింది. లక్షలు రూపాయలు ప్రజాధనంతో ఉపాధి హామీ పథకంలో స్మశాన వాటికల నిర్మాణానికి గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన వైకుంఠదామాలు కనీస సౌకర్యాలు కరువై అనేక గ్రామాల్లో నిరూపయోగంగా మారుతున్నాయి.

## తొలి రోజు పది పరీక్ష.. ప్రశాంతం



వివరాలు లోపలి పేజీల్లో..



# పన్ను వసూళ్లు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి..)

గత మూడు రోజులుగా పన్ను వసూలు చేసే హ్యాండ్ మిషన్ల సర్వర్లో సాంకేతిక సమస్యలు ఏర్పడడంతో గంటల తరబడి పని చేయకుండా ఉండడంతో వసూళ్లలో జాప్యం జరుగుతుంది. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 17,189 గృహాలు ఉన్నాయి. 7.76 కోట్ల రూపాయల పన్ను వసూలు కావలసి ఉండగా ఇప్పటివరకు 61. 21!! మాత్రమే పన్ను వసూలు అయినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నాయి. నల్లగొండ పురపాలక సంఘ పరిధిలో 42,111 గృహాలు ఉన్నాయి.47.82 కోట్ల రూపాయల పన్ను వసూలు కావలసి ఉండగా ఇప్పటివరకు 27. 85!! పన్ను వసూలు అయింది. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో 35,479 గృహాలు ఉన్నాయి. 16.62 కోట్ల రూపాయల పన్నులు వసూలు కావలసి ఉండగా ఇప్పటివరకు 61. 12!! వసూలు అయ్యాయి. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో25,723 గృహాలు ఉండగా 21.64 కోట్ల రూపాయల పన్ను వసూలు కావాలి. ఇప్పటివరకు 33.64!! పన్ను వసూలు అయింది. యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో15,095 గృహాలు ఉన్నాయి. 10.04 కోట్ల రూపాయల పన్ను వసూలు కావాల్సి ఉండగా ఇప్పటివరకు 51!! మాత్రమే వసూలు అయింది. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో5009 గృహాలు ఉండగా 3.28 కోట్ల రూపాయల పన్ను వసూలు కావలసి ఉండగా ఇప్పటివరకు 53!! మాత్రమే పన్ను వసూలు అయింది. అదేవిధంగా చౌటుప్పల్, హాలియా మున్సిపాలిటీల పరిధిలో కూడా 50 శాతం పైచిలుకు పన్ను లు వసూలు అయింది. యజమానులకు నోటీసులు జారీచేసి పన్నులు వసూలు చేసే కార్యక్రమం పై అధికారులు మరింత దృష్టి సారించారు. ఇది ఇలా ఉండగా మున్సిపాలిటీల పరిధిలో డిజిటల్ ఇంటి నంబర్లు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మాటలకే పరిమితమైంది. అమలుకు నోచుకోవటం లేదు. పాత ఇంటి నెంబర్లు తొలగించి కొత్తగా డిజిటల్ నెంబర్లు ఇస్తామని రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ చర్యలు చేపట్టింది. హైదరాబాదులో విజయవంతం కావడంతో అన్ని మున్సిపాలిటీలలో డిజిటల్ నెంబర్లు ఇవ్వాలని అనుకోగా అమలు మాత్రం ముందుకు సాగడం లేదు. సూర్యాపేట జిల్లాలో79,708 గృహాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో95,543 గృహాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో57,622 గృహాలు ఉన్నాయి. డిజిటల్ ఇంటి నెంబర్లు ప్రకటిస్తే పురపాలక సంఘాల పరిధిలో గృహాల సంఖ్య వివరాలను తొందరగా తెలుసుకోవచ్చు. డిజిటల్ నెంబర్లు ఏర్పాటుతో పురపాలక సంఘాలకు ఆదాయం కూడా వస్తుంది. యాప్ పై క్లిక్ చేస్తే యజమాని భవనానికి సంబంధించి పూర్తి వివరాలు తెలుస్తాయి. బేస్ మ్యాప్ ఆధారంగా కేటాయించే డిజిటల్ నెంబర్లలో బై నెంబర్లు ఉండవు. ఒకే మాధురి బై నెంబర్లతో ఇంటికి నంబర్లు కేటాయించడం వీధి పేర్లు తారుమారు కావడం వంటి సమస్యలు ఉండేవి కావు. ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేయగానే డిజిటల్ నెంబర్లు ఇచ్చే విషయమై అధికారులు ఆలోచిస్తున్నారు. ఉత్తర్వులు వెలబడకుండానే డిజిటల్ నెంబర్లు ఇవ్వడం సాధ్యపడదు అంటున్నారు. డిజిటల్ కార్డు నమూనాలను కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఇలా ఉండగా స్వచ్ఛ సర్వేక్షన్ లో ర్యాంకు సాధించేందుకు పురపాలక సంఘాలు సిద్ధమవుతున్నాయి. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్వహించే పోటీల్లో పురపాలక సంఘాలు పాల్గొంటున్నాయి. ఈ మేరకు గృహాలకు వెళ్లి పౌరుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. పురపాలక సిబ్బంది ఆయా వార్డుల్లో పౌరుల అభిప్రాయాల సేకరణ చేస్తున్నారు. జనాభాలో 10 శాతం మంది వెబ్ పోర్టల్ ద్వారా తప్పనిసరిగా అభిప్రాయము తెలపాలి. పరిసరాల పరిశుభ్రతతో పాటు ఓడిఎఫ్++, వాటర్+ర్యాంకులు కాపాడుకోవడం చెత్తను తగ్గించేందుకు ప్రణాళికలు రచించారు. ఈనెల 25 లోపు గడువు ముగుస్తుండడంతో పురపాలక సిబ్బంది ప్రజల అభిప్రాయాల సేకరణను వేగవంతం చేశారు. కేంద్రం ప్రకటించిన పది ప్రశ్నలను ఇంటికి వెళ్లి సిబ్బంది అడిగి తెలుసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. స్వచ్ఛతలో ప్రతిభను చాటేందుకు పురపాలక సంఘాలు కృషి చేస్తున్నాయి. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా పౌరుల అభిప్రాయాల సేకరణలో సూర్యాపేట పురపాలక సంఘం రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో ఉంది. ఇప్పటివరకు కోదాడలో 2,697 మంది అభిప్రాయాలను సేకరించారు. సూర్యాపేటలో11,721 మంది అభిప్రాయాలు, హుజూర్నగర్ లో 1394 మంది, నేరేడుచర్లలో2013 మంది తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 900 మంది ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అభిప్రాయ సేకరణ కొనసాగుతుంది. పురపాలక సంఘాలు ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాయి. ప్రత్యేక అధికారుల పాలనలో పురపాలక సంఘాలు ఉండడంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆర్థిక వనరులు అవసరం ఉండడంతో బకాయి పడ్డ పనులన్నీ వసూలు చేయడమే లక్ష్యంగా అధికారులు సిబ్బంది ముందుకు సాగుతున్నారు.



## ఖమ్మం నగరంలో కోతుల పట్టివేత

### అటవీ ప్రాంతానికి తరలింపు

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 21 ప్రభాతవార్త

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో పట్టుబడిన 247 కోతులను శుక్ర వారం ఇల్లందు అటవీ చెక్‌పోస్టుకు విజయవంతంగా తరలించడం జరిగింది. నగర పరిసరాల్లో కోతుల వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాన్ని తొలగిస్తూ, వాటిని సహజ వాతావరణానికి అనువైన అటవీ ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ చర్యల ద్వారా నగరంలోని ప్రజలకు భద్రత కల్పించడంతో పాటు, వన్యప్రాణులను సహజ నివాసాల్లో సంరక్షి ంచేందుకు అవకాశం కల్పించబడింది.

## స్వచ్ఛ సర్వేక్షణ, ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ టాక్స్‌పై సమీక్ష

ఖమ్మం కార్పొరేషన్ మార్చి 21 ప్రభాతవార్త



ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గారు, సానిటరీ సూపర్వైజర్ సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ జవాన్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 60 మంది సానిటరీ జవాన్లు తమ తమ డివిజన్లలో కమర్షియల్ షాపింగ్ మాల్స్, దేవాలయాలు, మసీదులు, చర్చిలు వంటి జన సముదాయం ఉన్న ప్రాంతాలకు వెళ్లి స్వచ్ఛ సర్వేక్షణ ఫీడ్బ్యాక్ సేకరించాలని అధికారులకు సూచించారు. అదనంగా, ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలనీ, ఇంతకుముందు లైసెన్స్ తీసుకున్న వారు రెన్యువల్ చేసుకున్నారా లేదా అనే విషయాన్ని జవాన్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు కలిసి సమీక్షి ంచాలని ఆదేశించారు. ప్రాపర్టీ టాక్స్ వసూలు విషయంలో కూడా సానిటరీ జవాన్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు బిల్ కలెక్టర్లకు తోడుగా ఉండి సహకరించాలని స్పష్టం చేశారు. ఈ సూచనలను పాటించకపోతే, స్వచ్ఛ సర్వేక్షణ ఫీడ్బ్యాక్ తీసుకోని, ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్ చేయని, ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో నిరక్ష ్యం వహించిన అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా, ఈ నెల 30వ తేదీ వరకు ఎవరికీ సెలవులు మంజూరు చేయబడవని, ఎవరూ సెలవు పెట్టకూడదని అధికారులకు సూచించారు.

# అంతిమ కష్టాలు..

(మొదటి పేజీ తరువాయి..)

ఒక్కొక్క స్మశాన వాటిక నిర్వహణకు రూ.12.10లక్షల నిధులను వెచ్చించింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 108, సూర్యాపేట జిల్లాలో 376, నల్గొండ జిల్లాలో 753 వైకుంఠదామాలు నిర్మించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లాలో 13.60కోట్లు, సూర్యాపేట జిల్లాలో 47.37 కోట్లు, నల్గొండ జిల్లాలో 94.87 కోట్ల నిధులను ఉపాధి హామీ నిధుల నుంచి కేటాయించారు. వీటిని జిల్లా కంప్యూటర్ సెంటర్ నుంచి పరిపాలన అనుమతులు ఇవ్వగా పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్అధికారులు పపనిచేశారు. అలాగే మండల కంప్యూటర్ సెంటర్ నుంచి యాదాద్రి జిల్లాలో 90,సూర్యాపేట 99, నల్గొండ జిల్లాలో 91 చొప్పున స్మశాన వాటికలను నిర్మించారు. ఇందుకు గాను యాదాద్రి జిల్లాలో 9.97కోట్లు, సూర్యాపేట జిల్లాలో 11.26 కోట్లు, నల్గొండ జిల్లాలో 10.32 కోట్ల నిధులను వైకుంఠ ధామాల నిర్మాణాలకు కేటాయించారు. వీటి పర్యవేక్షణ మండల స్థాయిలోని ఉపాధి హామీ పథకం సిబ్బంది పర్యవేక్షణ చేశారు. ఆకరి మజిలిలో అంతిమ కష్టాలు తీర్చాలనే మహోన్నత లక్ష్యంతో ప్రతి గ్రామపంచాయతీలో ఒకటి చొప్పున క్రిమిటోరియా నిర్మాణాలను పూర్తి చేశారు. ఈ వైకుంఠ ధామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనలో భాగం నీటిసౌకర్యం,వసతి, విద్యుత్ కల్పించాల్సి ఉంది. అనేక స్మశాన వాటికల్లో విద్యుత్‌సౌకర్యం, కనీసం నీటి వసతి లేకపోవడంతో గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్ళు తెప్పించుకుని స్నానాలు చేస్తున్న ఘటనలు కోకొళ్ళలు ఉన్నాయి.

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), తుర్కపల్లి, మోటకొండూరు, రామన్నపేట, ఆలేరు తదితర మండలాల పరిధిలో నీటి సౌకర్యం లేకపోవడంతో అంతియ సంస్కరణలు చేయడంలో ప్రజలు అష్టకష్టాల పాలవుతున్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో మౌళిక సౌకర్యం కల్పించి కష్టాలు తీర్చాల్సిన క్షేత్రస్థాయి అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇదిలా ఉండగా ... యాదాద్రి జిల్లాలోని అడ్డగూడూరు మండలంలో డీసీసీ కింద ఏడు, ఎంసీసీ కింద మూడు, ఆలేరు మండలంలో డీసీసీ కింద 3,ఎంసీసీ కింద 3, భువనగిరి మండలంలో డీసీసీ 21, బీబీనగర్ మండలంలో డీసీసీ కింద 8, ఎంసీసీ 4,బొమ్మలరామారం మండలంలో డీసీసీ కింద 5, ఎంసీసీ కింద 2, చౌటుప్పల మండలంలో డీసీసీ కింద 15, ఎంసీసీ 3, గుండాల మండలంలో డీసీసీ కింద 11, ఎంసీసీ కింద 08, తుర్కపల్లి మండలంలో డీసీసీ కింద 12, ఎంసీసీ 08, మోటకొండూర్ మండలంలో డీసీసీ కింద 6, ఎంసీసీ కింద 3, మోత్కూరు మండలంలో డీసీసీ కింద 1, ఎంసీసీ మూడు, నారాయణపురం మండలంలో డీసీసీ కింద 8, పోచంపల్లి మండలంలో డీసీసీ కింద 2, ఎంసీసీ 04, రాజాపేట మండలంలో డీసీసీ కింద 5, ఎంసీసీ 4, వలిగొండ మండలంలో డీసీసీ కింద 20, ఎంసీసీ 6, యాదగిరిగుండీసీసీ కింద 3, ఎంసీసీ 09 చొప్పున స్మశాన వాటికలను నిర్మించారు.

సమస్యల లొగిళ్ళ నడుమ కొట్టుమిట్టాడుతున్న ఆఖరి మజిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# గ్రామాలలో తాగునీటి పనుల మరమ్మతుకు 5.10 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

చేపట్టేందుకు డిఎంఎఫ్ టి నిధుల నుండి 5 కోట్ల 10 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో గ్రామాలలో తాగునీటి చేతిపంపులతో పాటు, బోర్లను రిపేర్ చేయిం చాలని, అదేవిధంగా పైపులైన్ల మరమ్మత్తు చేయించడం, సింగిల్ ఫేస్ ,త్రి ఫేస్ మోటార్ల మరమ్మత్తు , ఓహెచ్ఎస్ ఆర్‌లను మరమ్మతు చేయించాలని ఆమె ఆదేశించారు.

ఈ పనులన్నిం టిని సంబంధిత ఎంపీడీవోలు పర్యవేక్షించాలని, పనులు చేపట్టే ముందు పూర్తి అంచనాలు తయారుచేసి ముందస్తు అనుమతి తీసుకొని పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పనులు పూర్తయిన తర్వాత ఫోటోలతో సహా బిల్లులు సమర్పించాలని ,గతంలో చేపట్టిన పనులు తిరిగి చేపట్టకూడదని, వేరే పథకాలలో చేపట్టిన పనులు డిఎంఎఫ్‌టి నిధుల కింద చేపట్టకూడదని ఆమె స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేశారు.

వేసవి లో తాగునీటి ఎద్దడి ఏర్పడకూడదన్న ఉద్దేశంతో జిల్లా ఇన్చార్జి మంత్రి అనుమతితో డిఎంఎఫ్టి ద్వారా నిధులు విడుదల చేయడం జరిగిందని, అందువలన ఎక్కడ తాగునీటికి సమస్య రాకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి

*చండూరు,21మార్చి,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ,గత ప్రభుత్వం బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలే కట్టవలసి వస్తుందని రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో అనడం వద్దూరంగా ఉందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక శీల అనసూయ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయాలని అర్హులనుండి ధరఖాస్తులు తీసుకొని స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంముందు ధర్నా కార్యక్రమం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగు హామీలతో స్థానిక బిజెపి నాయకులు ఆయా గ్రామాలలో పర్యటిస్తూ అర్హులైన హామీలు అందనివారితో మండల కార్యాలయంముందు ధర్నా చేయాలని పార్టీ శ్రేణులకు తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఎలాంటి హామీ అమలు జరగలేదని,అర్హులకు పథకాలు అందలేదని,రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని అన్నారు.గ్యాస్ సబ్సిడీ అర్హులకు అందడంలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపిక చేసి,ఆ గ్రామంలో ఇప్పటివరకు పూర్తి స్థాయిలో హామీల అమలు జరగలేదని విమర్శించారు.అధికారం చేపట్టి 15మాసాలు గడిచినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని,సిఎం ఢిల్లీ పర్యటకే పరిమితం అవుతున్నారని ఎద్దేవా చేశారు.ఇచ్చిన హామీలు మహాలక్ష్మి,అర్హులైనవారికి ఫించన్లు,కళ్యాణలక్ష్మి పథకంకింద తులం బంగారం,మహిళలకు స్కూటీలు ఇలా ఏ ఒక్కటీ అమలు చేయలేదని అన్నారు.అర్హులై ఉండి హామీలు అందనివారిని తీసుకొని స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి మండల




అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి,సీనియర్ నాయకులు బొబ్బల మురళిమనోహర్‌రెడ్డి,యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,భూతరాజు శ్రీహరి,జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి,ఏనుగు వెంకట్‌రెడ్డి,సింగిల్విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,

మాజీ ఎంపిటిసి రావిరాల శ్రీను,ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు, నాయకులు పడసనబోయిన శ్రీను,వరికుప్పల గిరి,మాదగోని వెంకన్న,భూతరాజు స్వామి, మండల నాయకులు నలపరాజు యాదగిరి,యువమోర్చా జిల్లా నాయకులు బొబ్బల శివ,సోమ శంకర్,పేర్ల గణేష్,దోటి శివ,వేముల పవన్,వివిద మోర్చాల నాయకులు దాసరి శంకర్,గెండెల యాదగిరి,పులిజాల రవీందర్,గండు శ్రీకాంత్,రావిరాల ఓంకారం,తిరందాసు శ్రీను,బూత్ అధ్యక్షులు గురిజాల కృష్ణ,కటుకూరి రామలింగం,ఆవుల అశోక్,చిట్టిప్రోలు వెంకటేశం,నీలకంఠం నగేష్,నిమ్మల వెంకన్న,పుల్కరం నాగరాజు,గున్నవరం నాగరాజు,తోకల రవీందర్,బోయపల్లి కిరణ్;పున్న అరుణోదయ,తదితరులు పాల్గొన్నారు

# నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### పలు రికార్డుల పరిశీలన

### గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి






*నాంపల్లి,21మార్చి,ప్రభాతవార్త:*

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండి,మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి ,ఈడిడి,ఎఎన్‌సితోపాటు అన్ని రిజిస్టర్‌లను పరిశీలించారు.73మంది ఓపి పేషెంట్‌లకు మంచి వైద్య సేవలు అందిస్తున్న పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ భవానిని,సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.ఆసుపత్రిలో పేషంట్‌లతో మాట్లాడి వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.డా.భవానితో మాట్లాడుతూ రోగుల వివరాలు,వారికి అందించే వైద్య సేవలపై ఆరా తీశారు.అదేవిదంగా బాలికల హాస్టల్‌కు రెగ్యులర్‌గా వెళ్లి ,బాలికలకు ఆరోగ్యంపై తగిన సలహాలు ఇవ్వాలని తెలిపారు.ఆసుపత్రిలో శిశుమరణాలు లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు.గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకునేలా వారికి అవగాహన కల్పించాలని,రక్త హీనత లేకుండా మంచి ఆహారం తీసుకునేలా ఉండాలన్నారు.వేసవికాలం కావడంతో గర్భిణీ స్త్రీలు ఎండకు వెళ్లకుండా,ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు.పిహెచ్‌సికి ఆటోక్లేవ్,ఫీటల్ డాప్లర్,సర్జికల్ పరికరాలను మంజూరు చేశారు.అనంతరం కలెక్టర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.వంటగది,డైనింగ్,తరగతి గదులు,భోజనం,వంట సరుకులను పరిశీలించారు.వంటగదితోపాటు డైనింగ్‌తోపాటు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు.తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ,క్రమశిక్షణతో లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు.విద్యార్థులను వివిద సబ్జెలవారిగా ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట నాంపల్లి తహసీల్దార్ జి.దేవాసింగ్,ఎంపిడివో శ్రీనివాస్ శర్మ,ఎంపివో ఝాన్సీ,తదితరులు ఉన్నారు.

# యువతిపై దాడి చేసిన కేసులో ఇద్దరి అరెస్ట్

హుజూర్ నగర్ టౌన్, మార్చి 21, ప్రభాతవార్త : యువతిపై దాడి చేసి గాయపరి చిన కేసులో నిందితులు స్వామి రోజా, నూక తోటి ప్రదీప్ కుమార్ లను అరెస్టు చేసినట్లు సీఐ జి.చరమంద రాజు హుజూర్ నగ ర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపా రు. గురువారం ఫిర్యాదుదారు బాధిత మహిళను మిత్రులతో శారీరకంగా కలవాలని వేధించి గాయపరచడంతో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని ఈ నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సిఐ జి. చరమంద రాజు తెలిపారు. ఈ నిందితు లో ఒకరైన స్వామి రోజా చౌటపల్లి గ్రామానికి చెందిన మహిళ ని భర్త చనిపోవడంతో హుజూర్ నగర్లో నివాసం ఉం టుం దని తెలిపారు. అలాగే మరో నిందితుడైన నూక తోటి ప్రదీప్ కుమార్ పట్టణంలో ని తిలక్ నగర్ కు చెందిన వాడని అయన తెలిపారు. నిందితుడు నూక తోటి ప్రదీప్ కుమార్ కు స్వామి రోజాతో ఈ క్రమం లో తాను యువతి ని అనుభవించిన విషయం తన స్నేహి తుడు లక్ష్మల్ల హరీష్ కు తెలియ చేయగా తనకు కూడా ఆమెతో గడిపే అవకాశం కల్పించాలని కోరడంతో బాధిత యువతి తో ఉన్న తన సన్ని హి తురాలైన



రోజాతో మాట్లాడించి సరదాగా అలా తిరిగొద్దామని చెప్పి ఈనెల 18న కారులో ఎక్కించుకొని రిజిస్టర్ ఆఫీస్ సమీపంలో ఉన్న నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకెళ్లి తన ఇద్దరు స్నేహితులతో శారీరకంగా గడపాలని రోజా కోరగా ఆమె నిరాకరించడంతో ముగ్గురు కొట్టి గాయపరిచారని బాధిత మహిళ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయ డంతో పాటు నిందితులో ఇద్దరు స్వామి రోజా, నూకతొట్టి ప్రదీప్ కుమార్ లను అరెస్ట్ చేశామని మరొక నిందితుడు లక్షమల్ల హరీష్ పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై జి ముత్తయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాల నిర్మాణ స్థలం తనిఖీ

*చండూరు,21మార్చి,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట వద్ద ఐటిఐ కళాశాల నిర్మాణం కోసం గుర్తించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం తనిఖీ చేశారు.361 సర్వే నెంబర్‌లో సుమారు 2 ఎకరాల స్థలంలో ప్రతిపాదిత ఐటిఐ కళాశాలను నిర్మించే నిమిత్తం ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని ఆదేశించిన మీదట చండూరు ఆర్డీవో ,తహసీల్దార్‌లు 361 సర్వేనెంబర్‌లో స్థలాన్ని గుర్తించారు.అట్టి స్థలంలో కళాశాల ఏర్పాటుకు అనువైన పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్డీవోతో మాట్లాడుతూ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలానికి సంబందించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి,తహసీల్దార్ దశరథ,తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు 26 వేల వేతనం ఇవ్వాలి

*నాంపల్లి,21మార్చి,ప్రభాతవార్త:*




ఆశావర్కర్లకు నెలకు 26వేల జీతం అందించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఆశా వర్కర్లతో కలిసి స్థానిక వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ప్రమాద బీమా, నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశాలు చిర్ర మమత,యాదమ్మ,అరుణ,సైదమ్మ,శంకరమ్మ,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*చండూరు,21మార్చి,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ,గత ప్రభుత్వం బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలే కట్టవలసి వస్తుందని రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో అనడం విడ్డూరంగా ఉందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక శీల అనసూయ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయాలని అర్హులనుండి ధరఖాస్తులు తీసుకొని స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంముందు ధర్నా కార్యక్రమం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగు హామీలతో స్థానిక బిజెపి నాయకులు ఆయా గ్రామాలలో పర్యటిస్తూ అర్హులైన హామీలు అందనివారితో మండల కార్యాలయంముందు ధర్నా చేయాలని పార్టీ శ్రేణులకు తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఎలాంటి హామీ అమలు జరగలేదని,అర్హులకు పథకాలు అందలేదని,రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని అన్నారు.గ్యాస్ సబ్సిడీ అర్హులకు అందడంలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపిక చేసి,ఆ గ్రామంలో ఇప్పటివరకు పూర్తి స్థాయిలో హామీల అమలు జరగలేదని విమర్శించారు.అధికారం చేపట్టి 15మాసాలు గడిచినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని,సిఎం ఢిల్లీ పర్యటకే పరిమితం అవుతున్నారని ఎద్దేవా చేశారు.ఇచ్చిన హామీలు మహాలక్ష్మి,అర్హులైనవారికి ఫించన్లు,కళ్యాణలక్ష్మి పథకంకింద తులం బంగారం,మహిళలకు స్కూటీలు ఇలా ఏ ఒక్కటీ అమలు చేయలేదని అన్నారు.అర్హులై ఉండి హామీలు అందనివారిని తీసుకొని స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి,సీనియర్ నాయకులు బొబ్బల మురళిమనోహర్‌రెడ్డి,యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,భూతరాజు శ్రీహరి,జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి,ఏనుగు వెంకట్‌రెడ్డి,సింగిల్విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,

మాజీ ఎంపిటిసి రావిరాల శ్రీను,ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు, నాయకులు పడసనబోయిన శ్రీను,వరికుప్పల గిరి,మాదగోని వెంకన్న,భూతరాజు స్వామి, మండల నాయకులు నలపరాజు యాదగిరి,యువమోర్చా జిల్లా నాయకులు బొబ్బల శివ,సోమ శంకర్,పేర్ల గణేష్,దోటి శివ,వేముల పవన్,వివిద మోర్చాల నాయకులు దాసరి శంకర్,గెండెల యాదగిరి,పులిజాల రవీందర్,గండు శ్రీకాంత్,రావిరాల ఓంకారం,తిరందాసు శ్రీను,బూత్ అధ్యక్షులు గురిజాల కృష్ణ,కటుకూరి రామలింగం,ఆవుల అశోక్,చిట్టిప్రోలు వెంకటేశం,నీలకంఠం నగేష్,నిమ్మల వెంకన్న,పుల్కరం నాగరాజు,గున్నవరం నాగరాజు,తోకల రవీందర్,బోయపల్లి కిరణ్;పున్న అరుణోదయ,తదితరులు పాల్గొన్నారు

## తెలుగు సంవత్సరాది వేడుకలను విజయవంతం చేయాలి

*కోదాడ, మార్చి 21, ప్రభాతవార్త:*



ఈనెల 30న ఉగాది పర్వదినాన్ని పురస్క రించుకొని కవి సమ్మేళనము, పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గుంటి రఘునాథ స్వామి ఆలయ చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని రఘునాథ స్వామి దేవాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. 30వ తారీఖున ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని. ఉదయం దేవాలయ ప్రాంగణంలో కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోదాడ పరిసర ప్రాంత కవులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు, అదేరోజు సాయంత్రం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు నలమాథ పద్మావతి రెడ్డి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రజలు, భక్తులు హాజరై పంచాంగ శ్రవణం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కవి సమ్మేళన కన్వీనర్ సేకు శ్రీనివాసరావు, కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి, దేవాలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

*అనంతగిరి మార్చి 21 ప్రభాత వార్త:*



మండల పరిధిలోని వసంతపురం ఆవాస గ్రామమైన తెల్లబండలో శుక్రవారం 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకుడు బుర్ర పుల్లారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. శాసన సభ్యురాలిగా ఉత్తమ్ పద్మావతి రెడ్డి గెలిచిన అనతికాలంలోనే మండలాన్ని జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు.ఇటీవల కాలంలో డబల్ రోడ్లు,మంచినీటి సౌకర్యం తో పాటు మండలంలోని అన్ని గ్రామంలో సుమారు కొటి రూపాయలతో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతుల వెంకయటయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు సైద,కార్యదర్శి లక్షి మ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

## ప్రశాంత గా మొదటి రోజు పది పరీక్ష



*మునగాల మార్చి 21 ప్రభాతవార్త*

ప్రశాంతంగా మొదటి రోజు పది పరీక్ష నిర్వహించినట్లు ఎంఈఓ పిడతల.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండలంలో 299 మంది ఎస్ఎస్సి విద్యార్థులకు గాను 298 మంది విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైరాజరయ్యారన్నారు. మండల కేంద్రంలో రెండు సెంటర్లలో నిర్వహించిన పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు తెలిపారు. ప్రజ్ఞా స్కూల్లో 154 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 144 విద్యార్థుల పరీక్షలకు హాజరైనట్లు చెప్పారు. పరీక్ష సమయంలో సెంటర్లో వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా 144 సెక్షన్ ఏర్పాటు చేశామన్నారు.

## పది పరీక్షకు 99.82 శాతం హాజరు



*కోదాడ, మార్చి 21, ప్రభాతవార్త:*

పట్టణంలో 10వ తరగతి తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ శుక్రవారం తెలిపారు. మొత్తం 11 సెంటర్లలో 2343 మందికి గాను 2339 మంది విద్యార్థులు హాజరైనట్లు, కేవలం నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. తొలి రోజు పరీక్షకు 99.82 శాతం విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. కోదాడ టాలెంట్ స్కూల్ (రీగిలీ) పరీక్ష కేంద్రం అడ్రస్సు తప్పుగా ముద్రించ బడినప్పటికీ విద్యార్థులందరికీ సరైన అవగాహన కల్పించడంతో ఆ సెంటర్లో 100!! విద్యార్థులు హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారన్నారు.

## వైభవంగా నాభి శిలా బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం.



*కోదాడ, మార్చి 21, ప్రభాతవార్త:*

పట్టణంలోని గ్రామ దేవత నాభి శిల బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం శుక్రవారం కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు బారులు తీరారు. వేద పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను కనుల పండువగ జరిపారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బిందెలతో జలాభిషేకాలు జరిపి, బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక డిఎస్పి శ్రీధర్ రెడ్డి బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు,శ్రీదేవి దంపతులు పీటలపై కూర్చొని బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి జలాభిషేకాలు జరిపి అమ్మవారికి తొలి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో బొడ్రాయి వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ సభ్యులు, ముత్యాలమ్మ కమిటీ, రైతు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి నమూనాల సేకరణ

*నడిగూడెం, మార్చి 21, ప్రభాతవార్త:*



నడిగూడెంలో నీటి నమూనాలను శుక్రవారం సేకరించారు. నీటిలో స్వచ్ఛత ఉందా ఫ్లోరైడ్ ఏమైనా కలిసిందా తెలుసుకునేందుకు సంబంధిత శాఖ నీటి వనరుల నిర్వాహకులు బాలకృష్ణ నమూనాలను సేకరించారు. ల్యాబ్ కు పంపించి పరీక్షలు చేయించి ఫలితాలను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. నీటి నమూనాలు సేకరించుకోవడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి, గ్రామపంచాయతీ సిబ్బంది సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పది పరీక్షలు

*నడిగూడెం, మార్చి 21, ప్రభాతవార్త:*

పదవ తరగతి వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో 67 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.11,904 మంది రెగ్యులర్ విద్యార్థుల కాను 11,882 మంది విద్యార్థులు హాజరయ్యారు. 22 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 11 మంది ప్రైవేటు విద్యార్థుల గాను 8 మంది విద్యార్థులు హాజరు కాగా ముగ్గురు విద్యార్థులు హాజరు కాలేదని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. జిల్లాలో 4, జిల్లా విద్యాశాఖ అధికారి, అదనపు కలెక్టర్ రాంబాబు తదితరులు 35 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఆల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి అన్నారు.




## చలివేంద్రం ఏర్పాటు

*నడిగూడెం, మార్చి 21, ప్రభా తవార్త:*



ఎండల తీవ్రత పెరుగుతున్నందున ప్రజల దాహార్తిని తీర్చేందుకు నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నడిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలకా ఉమారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎంపీడీవో దాసరి సంజీవయ్య శుక్రవారం ప్రారంభించారు.వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీటిని అందించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నడిగూడెం పంచాయతీ కార్యదర్శి ఉమారాణిని ఎంపీడీవో అభినందించారు. కార్యక్రమంలో ఎంపీఓ విజయకుమారి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు




*నడిగూడెం, మార్చి 21, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేసి, ప్రశ్నించే గొంతుకులను అడ్డుకుంటుందని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సిపిఎం నాయకులను నడిగూడెం పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. ప్రభుత్వము ఉద్యమాలను అణిచివేసే చర్యలకు ప్రజల పక్షాన నిలబడి పోరు సాగిస్తామన్నారు.అరెస్ట్ అయిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ మల్ల వెంకన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాన్ కిషోర్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు చిమట నాగరాజు,డివైఎఫ్ఐ నాయకులు జమ్మి ఎల్లయ్య ఉన్నారు.

## పేద యువకులకు వర్తింప చేయాలి

*నడిగూడెం, మార్చి 21, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం అనే పథకాన్ని అగ్రవర్ణ పేద యువకులకు నిరుద్యోగులకు అమలు చేయాలని ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు నాగన్న నూనె ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అగ్రవర్ణ కులాలలో కూడా ఎక్కువమంది నిరుపేదలు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకంలో మార్పులు చేయాలని ఆర్యవైశ్యులు,రెడ్డి,బ్రహ్మణ,కాపు ,ముస్లీం మరియు కొన్ని కులాలు వారు కూడా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధి జరగాలని ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.ఈ పథకం ద్వారా అగ్రవర్ణాల్లోని పేద నిరుద్యోగులు అందోళన చెందుతున్నా పరిస్థితిని గమనించాలని కోరారు .ఇప్పటికే ప్రభుత్వం,ప్రైవేటు సంస్థలు సైతం ఎంతో మంచి చదువులు చదువుకుని ఉన్న బీటెక్,పీజీ చదివి ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వొచ్చింది అంటే అగ్రవర్ణాల్లోని ప్రజలు మీకు ఓటు వేసిన వారు కూడా ఉన్నారన్నారు.రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై పునరాలోచన చేసి అగ్రవర్ణాల్లోని పేద నిరుద్యోగులకు ఈ పథకం అమలు చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈమధ్య కాలంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు విషయంలో కూడా ఆలోచన చేయాలని డిమాండ్ చేస్తూ రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని ఆయన హెచ్చరించారు.

# సిరివేనికుంట బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలి

*బీబీనగర్, మార్చి 21 ప్రభాతవార్త:*

మండలంలోని మాదారం నుండి సిరివేనికుంట వరకు బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మూడు నెలల క్రితం మాదారంలో ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి బీటీ రోడ్ పనులు ప్రారంభిస్తున్నట్టుగా కొబ్బరికాయ కొట్టిన ప్రదేశాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వచ్చేముందు హడావిడిగా స్థానిక ఎమ్మెల్యే బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్టుగా కొబ్బరికాయ కొట్టి నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు. బీబీనగర్, భువనగిరి రెండు మండలాలను కలిపేటటువంటి రోడ్డును గడిచిన ప్రభుత్వాలు విస్మరించాయని అన్నారు. కేవలం రెండు కిలోమీటర్ల పొడవు ఉన్నటువంటి రహదారికి వెంటనే నిధులు మంజూరు చేసి, ఈ వేసవిలోనే పనులు పూర్తి చేయాలని కోరారు. బీటీ రోడ్డు లేనందున ఈ రోడ్డు వెంట ప్రయాణించేటువంటి వాహనదారులు




అనేక అవస్థలు పడుతున్నారని, వర్షాలు పడ్డప్పుడు రోడ్లు గుంతలమయం కావడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ నాయకులు బండారు శ్రవణ్ కుమార్, వెల్వర్తి విక్రమ్, సందెల వంశి, వెల్వర్తి సంపత్, నానంచెర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*భువనగిరి రూరల్ మార్చి 21 ప్రభాతవార్త*

:అంతర్జాతీయమహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాస్థాయిలో సార్పు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని వెటర్నరీ హాస్పిటల్ ఆవరణ లో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవాధికార సంస్థ సెక్రటరీ మాధవి లత హాజరై మాట్లాడుతూ మహిళలు ఎలా బలోపేతం కావాలో , న్యాయ సేవలను ఎలా ఉపయోగించుకోవాలో గ్రుహింసహింస చట్టము, సైబర్ నేరాలపై, డ్రగ్స్ మాఫియా పై. స్త్రీలు పనిచేసె చోట వారిపై లైంగిక వేధింపులు జరిగినప్పుడు ఎదుర్కొనే న్యాయపరమైన సమస్యలపై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నప్పుడు మహిళలకు టోల్ ఫ్రీ నెంబర్ 181, పిల్లలకు 1098, 112 వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఏ సిడిపిఓ, జిల్లా ఆరోగ్య సంస్థ నుండి డాక్టర్ వీణ, సి డి ఈడబ్ల్యూ సెంటర్



అడ్మిన్ ఐసిపిఎస్ కవిత, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ విజయ, సార్పు సంస్థ సిబ్బంది సరిత,కృష్ణవేణి, కవిత, శ్రీనివాస్ రావు,రాజేష్, శోభ, స్వరూప సఖి సి ఎ లావణ్య దేవి పాల్గొని .మహిళలందరికీ మెమొంటో బహుకరించి, శాలువాలతో సన్మానించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

*: ఆత్మకూరు(ఎం) మార్చి 21 ప్రభాతవార్త:*



మండలంలోని సింగారం గ్రామంలో క్రిస్టియన్ గాస్పెల్ చర్చి ఆధ్వర్యములో ఉచ్చిత వైద్య మెగా శిబిరం శుక్రవారం చేపట్టిగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన ప్రజలు, స్థానికులు దాదాపు 450 మంది వరకు హాజరు కాగా వైద్యుల సూచన మేరకు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. గుండె, బీపీ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్యుల సలహా మేరకు రక్త పరీక్షలు, ఈసీజీ, ఎక్రే,రిపోర్ట్ లను, మందులును ఉచితంగా పంపిణీ చేశారు. మెరుగైన ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి శేఖర్, చర్చి పాస్టర్ మందుల ఇస్సాక్, డి. ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జామ.యాదయ్యా, ఎ.కిరణ్, పి.భద్రాద్రి, పి.చంద్రమోళి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీబీనగర్ తహసిల్దార్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

*భువనగిరి, మార్చి 21 ప్రభాతవార్త*



:యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల తహసిల్దార్ ఎం. శ్రీధర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని పడమటి సోమవారం గ్రామంలో క్షేత్రస్థాయిలో ప్లాట్లు ఉన్నప్పటికీని వాటిని పరిశీలన చేయకుండా పాస్ బుక్ డేటా కరెక్షన్ ద్వారా పాస్ బుక్ లు జారీ చేయడానికి బాధ్యులైన తహసిల్దార్ ఎం. శ్రీధర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు విధి నిర్వహణలో అలసత్వ ప్రదర్శించడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా రెవిన్యూ రికార్డులు నమోదు చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు హెచ్చరించారు.

## ప్రజా పాలనలో సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులా

*భువనగిరి రూరల్ మార్చి 21 ప్రభాతవార్త*



:రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా నాయకులను అక్రమ అరెస్టులు ఎందుకు చేస్తున్నారని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ప్రశ్నించారు. హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాల్లో పాల్గొనడానికి సిద్ధమవుతున్న కార్మికులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడుతూ గత ప్రభుత్వము కార్మికుల, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, కార్మిక చట్టాలు అమలు చేస్తామని, కార్మికుల సంక్షేమం కోసమే పాలన ఉంటుందని కనీస వేతనాలు చెల్లిస్తామని అనేక వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 15 నెలలు పూర్తయినప్పటికీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు జరగకపోవడంతో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్నాలోకి ధర్నాలో పాల్గొనడానికి వెళ్తున్న హమాలి కార్మికులను, నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని, ప్రజాపాలనంటే అక్రమ అరెస్టులు కేసులు పెట్టడమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఐలయ్య, నరసింహా, సిద్దయ్య,బాల మల్లయ్య, బిక్షపతి తదితరులు ఉన్నారు.




## గుడి నిర్మాణానికి గోలి నరేందర్ రెడ్డి లక్ష సహాయం

*బీబీనగర్, మార్చి 21 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఎల్ ఆర్ హైట్ వెంచర్ లో నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ, శివాలయం నిర్మాణానికి మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి తన వంతు సహాయం గా లక్ష రూపాయలను ఆర్థిక సహాయాన్ని శుక్రవారం దేవాలయం నిర్మాణ కమిటీ కి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి తనవంతు కృషి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు ఓవలదాస్ శివయ్య, ఉపాధ్యక్షుడు వంగరి భద్రశం, ప్రధాన కార్యదర్శి వంగరి మధు, కోశాధికారి పరాంకుశం, సతయ్య,కార్యవర్గ సభ్యులు వీరేశం, వీరాస్వామి, శంకర్, నిత్యానంద్ తదితరులు ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

*భువనగిరి రూరల్ మార్చి 21 ప్రభాతవార్త*



:శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది క్యాలెండర్ ను త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరస్వామి రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచిక లో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థమయ్యే విధంగా రూపొందించినట్లు తెలిపారు. ఈ కాలసూచికలో దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత, తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందని అన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథుల తో ఆంగ్ల తేదీల ను పొందుపరచి గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విశేషం అని అన్నారు. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ అధ్యక్షుడు, సభ్యులు దేవేంద్ర, రామకృష్ణ, లక్ష్మీ ్మనారాయణ, లత, లలిత ధనలక్ష్మి ్మ, జయమ్మ, లాయర్ ఎంఎ రహీం, నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ చిస్తి, తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, బర్రె జహంగీర్, కారం కొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

*ఆత్మకూరు(ఎం) మార్చి 21 ప్రభాతవార్త:*



మండలంలోని పల్లేర్ల గ్రామంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేసి, కొబ్బరికాయలు కోట్టి శుక్రవారం సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామానికి ఎన్ఆర్ జిఎస్ రూ.15 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ సోలుపురం మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తండ నరసింహ గౌడ్, సోలిపురం నరసింహారెడ్డి, పెద్దగాన వెంకన్న, సామా నల్లారెడ్డి, వస్తుపుల ఎల్లయ్యా, ముద్దసాని వెంకటేష్, బండి ఐలయ్యా, అంబోజు మల్లేష్, లోడి రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలి

**జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్**



*ఖమ్మం, మార్చి 21, ప్రభాత వార్త:* అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్నారు. 202425 వార్షిక ఋణ ప్రణాళికలో డిసెంబర్ 2024 వరకు 3610.49 కోట్లు స్వల్పకాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, వ్యవసాయ టర్మ్ ఋణాలుగా వ్యవసాయ రంగానికి 1801.04 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1569.82 కోట్లు ఇవ్వడం జరిగ్నిదని, విద్యా ఋణాలుగా 24.63 కోట్లు, గృహ ఋణాలుగా 73.97 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు మొత్తంగా 7818.81 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు 3644.19 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 11463 కోట్లు డిసెంబర్, 2024 మాసము వరకు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో 891 మహిళా సంఘాలకు 202425 సంవత్సరానికి రూ. 17769.95 లక్షల బ్యాంక్ లింకేజీ ఋణాలు ఇప్పటి వరకు అందించామన్నారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు అందించాలని తెలిపారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్ధిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్ధిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 202526 ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ పల్లవి, నాబార్డ్ డిడిఎం సుజిత్ కుమార్, ఎస్బిఐ ఆర్ఎం జి. లింగస్వామి, యుబిఐ డిజిఎం హనుమంత రెడ్డి, టిజిఎం ఆర్ఎం విజయ్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవి రాణి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# .చెరువును కబ్జా చేసిన ఆంధ్ర రైతులు-ఆంధ్ర,తెలంగాణ సరిహద్దుల్లో ఉద్రిక్తత

**ఉపాధి పనులు అడ్డుకున్న ఆంధ్ర రైతులు.**
**..కళ్ళు మూసుకున్న రెవెన్యూ, ఐబి, శాఖలు..**
**పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపీడీవో..**





*సత్తుపల్లి మార్చి 21 ప్రభాతవార్త* పూర్వకాలం నుండి ఉన్న చెరువును ఓతాసిల్దారు కాసులు కి కక్కుర్తి పడి ఆంధ్ర ప్రాంత రైతులకి ఏకంగా చెరువుకి పట్టాలిచ్చి తెలంగాణ, ఆంధ్ర, వాసుల మధ్య చిచ్చు పెట్టారు. ఈ చెరువు పూర్తిగా తెలంగాణ ప్రాంతంలో ఉండగా ఉపాధి హామీ పథకం కింద కూలీలు చెరువులో పనిచేస్తుండగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన రైతులు మాకు పట్టాలు ఉన్నాయి ఇక్కడ పనులు చేయటానికి వీల్లేదనిగత రెండు రోజుల నుంచి అడ్డు తగిలి పనులు ఆపు చేయడంతో సరిహద్దు ప్రాంతవాసులకి మధ్య ఉద్రిక్త ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ చెరువు మా ప్రాంతంలో ఉందని పనులు చేయించుకుంటామని తెలంగాణ రైతులు పట్టుబడుతుండగా మాకు గత కొన్నాళ్ళ నుంచి భూపట్టాలు ఉన్నాయని ఆంధ్ర ప్రాంత రైతులు అడ్డు తగిలి పనులు ఆఫ్ చేయటంతో శుక్రవారం ఉపాధి కూలీలు ఆంధ్ర రైతుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వివరాల్లోకెళ్తే సత్తుపల్లి మండలం పాకలగూడెం పంచాయతీ సత్యనారాయణపురం గ్రామ సమీపంలో ఉన్న వెనుకకుంట చెరువు సికాన్ని ఆంధ్ర రాష్ట్రానికి చెందిన సరిహద్దుల్లోని చింతంపల్లి గ్రామ వాసులకు నాటి తాసిల్దారు పెద్ద ఎత్తున కాసులకి కక్కుర్తి పడి భూ పట్టాలిచ్చేశాడు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 133 /3 నుండి133/14 వరకు వెనుక కుంట చెరువు 36 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇట్టి చెరువు నేడు ఆక్రమణ గురై కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే పరిమితమై ఉంది. చెరువు కిలక్షల ఖర్చు చేస్తున్నారు : మిషన్ కాకతీయ పేరుతో గతంలో ఈ చెరువుకు దాదాపు 20 నుండి 30 లక్షల వరకు ఖర్చు చేసినట్లు రైతులు తెలుపుతున్నారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం రెండు లక్షల రూపాయల పనులు చేపట్టేందుకు గత రెండు రోజుల నుంచి కూలీలు చెరువు వద్ద పనిచేస్తుండగా సరిహద్దు రాష్ట్రాలకు చెందిన వారు మధ్య ఈ చెరువు సిచ్చు ఆగాదాన్ని లేపింది. గత ఏడాది డిసెంబర్ నెలలో వార్త కథనాలతో ఈ చెరువు తీరు ను వివరించడం జరిగింది. అయినప్పటికీ నేటికీ అది అధికారులు పరిష్కరించకపోవడంతో తెలంగాణ ఆంధ్ర ప్రాంత రైతులు మధ్య ఈ చెరువుచిచ్చు వివాదంగా నెలకొనడంతో రెవెన్యూ శాఖ, ఐబి శాఖ అధికారులు గాని పట్టించుకోకుండా కళ్ళు మూసుకొని ఉండటం పట్ల ఆ శాఖలు తీరుపై రైతులు దుమ్మెత్తు పోస్తున్నారు. గత రెండు రోజుల నుంచి ఈ చెరువు వద్ద సరిహద్దు ప్రాంత రైతులు మధ్య తీవ్ర ఉద్రిక్త ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంపీడీవో : పాకలగూడెం పంచాయతీలోని ఉన్న ఒక్కగానొక్క వెనుక కుంట ఈ చెరువు దాదాపు 500 ఎకరాల ఆయకట్టుకు నీరు అందిస్తుందని పూర్వ నుండి దీన్ని ప్రభుత్వం నుండి మరియు ఈ ప్రాంత రైతులు కలిసి అభివృద్ధి చేస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద రెండు లక్షల రూపాయలు మంజూరు చేసి చెరువు అభివృద్ధి పనులు గత రెండు రోజుల నుంచి చేపట్టారు. ఈ చెరువు తాము పట్టాలు పొంది ఉన్నామని పనులు చేయడానికి వీల్లేదని ఆంధ్ర ప్రాంతానికి చెందిన సరిహద్దు చింతంపల్లి రైతులు అడ్డు తగలడంతో సత్తుపల్లి ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ప్రదేశం వద్దకు వెళ్లి పరిశీలించి సత్తుపల్లి పోలీసులకు ఆంధ్ర రైతులపై ఫిర్యాదు చేయడం జరిగింది. సరిహద్దు ప్రాంతాల చెరువు వివాదం గురించి ఎంపీడీవో నాగేశ్వరరావును శుక్రవారంప్రభాతవార్త అడగ్గా ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన వెనకుంట చెరువు పనులు విషయం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

# ఏప్రిల్ 15లోగా రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలి

*ఖమ్మం, మార్చి 21, ప్రభాత వార్త :* ఏప్రిల్ 15లోగా శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు యం. విజయ లక్ష్మీ శుక్రవారం తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులు కోరుతుందని, ఈ అవార్డులు చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహీతలకు 25 వేల రూపాయల నగదు బహుమతి, చేనేత శాలువ, మెమొంటో, మెరిట్ సర్టిఫికెట్ తో సత్కరించనున్నట్లు, 2024, డిసెంబర్ 31 నాటికి చేనేత కళాకారులకు 30 సంవత్సరాల పైబడి వయస్సు, చేనేత రంగములో 10 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవము, చేనేత డిజైనర్లు 25 సంవత్సరముల పైబడి వయస్సు, చేనేత డిజైన్స్ రంగములో 5 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవము కలిగి ఉండాలన్నారు. ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారం నింపి 2025, ఏప్రిల్ 15 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళిశాఖ, హన్మకొండకార్యాలయంలో

## మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



*తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త* ఈ నెల 25వ తేదీన మహబూబ్ నగర్లఓ జరిగే టియుసిఐ అనుబంధ సంఘం రాష్ట్ర మూడో మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం తల్లాడ మండలం, పినపాక గ్రామంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కె. లాల్మియా మాట్లాడుతూ ఈ మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘ నాయకులు మల్లయ్య, వెంకటేశ్వర్లు, యోహాన్, రఫి, మహమ్మద్, మోదీన్ సాహెబ్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మట్టా దయానంద్



*తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త* మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మట్టా దయానంద్ పాల్గొన్నారు. రంజాన్ పండుగ విశిష్ఠతను ముస్లిం సోదరులకు దయానంద్ వివరించగా, కమిటి సభ్యులు దయానంద్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనుతో పాటు షేక్ నన్నేసాహెబ్, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము పాల్గొన్నారు.

## తల్లాడలో పొంగులేటి జన్మదిన వేడుకలు

*తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త* మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు మండల బిజెపి అధ్యక్షుడు చల్లా నాగులు ఇంటి వద్ద అంజనాపురంలోని దేవాలయం వద్ద శుక్రవారం వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు చోట్ల కేక్లు కట్చేసి, శుభాకాంక్షలు తెలపగా, కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు**



*ఖమ్మం మార్చి 21, ప్రభాత వార్త:* యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం సాధారణ ప్రసవాలు జరిగే అవకాశం చాలా ఎక్కువ అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు డాక్టర్ బి.సైదులు అన్నారు. జిల్లా కలెక్టర్ మోఖిక ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సూచనల మేరకు మహిళా ప్రాంగణం మేనేజర్ విజేత ఆధ్వర్యం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న స్టాఫ్ నర్స్ లకు ఒక్కరోజు యోగా ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బి.సైదులు మాట్లాడుతూ... ప్రతిరోజు మన యొక్క జీవనం యోగ తో ప్రారంభం అయినప్పుడు ఆరోగ్యవంతంగా ఉంటామని ఆరోగ్యమే మహా భాగ్యం కాబట్టి యోగా ద్వారా మన యొక్క జీవన విధానాన్ని పెంపొందించుకుటూ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలియజేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు యోగా ద్వారా జరిగే ప్రయోజనాలు వివరించడం వలన సాధారణ ప్రసవాలు జరిగే శాతం ఎక్కువగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ రామారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్టాఫ్ నర్సులు, డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ సిబ్బంది, రఘురాం, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు సరిపోవు

*చిట్యాల రూరల్, మార్చ్ 21, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో సాగునీరందక ఎండిపోయిన వరి పొలాలను ఆయన స్థానిక సీపీఎం, రైతు సంఘాల నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అరూరి శ్రీను, మండల అధ్యక్షుడు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, సీపీఎం మండల నాయకులు మెట్టు నర్సింహా, మెట్టు పరమేష్, మల్లేష్, బాతరాజు లాలు, సింగిరెడ్డి యాదిరెడ్డి, కృష్ణారెడ్డి, జక్కల లక్ష్మయ్య, బాతరాజు ఇస్తారి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# కరెన్సీ నోటు పై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలి

*చిట్యాల, మార్చి 21, ప్రభాతవార్త :*



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని కోరుతూ, ఈనెల 26 న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోడపత్రిక ఆవిష్కరించారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను భారత కరెన్సీ పై ముద్రించాలని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురాం నాయకత్వంలో దేశంలోని 29 రాష్ట్రాల నుండి అంబేద్కర్ వాదులు, మేధావులు, విద్యావంతులు, కళాకారులు అధిక సంఖ్యలో హాజరవుతున్నట్లు గ్యారా శేకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు జిట్ట స్వామి, దాసరి నరసింహ, కోనేటి ఎల్లయ్య, అజారుద్దీన్, గాదె ఎల్లేష్ , జిట్ట మల్లేష్, బొల్లగిరి సైదులు, పాల రమేష్, జిట్ట శేఖర్, అన్వర్, గండమల్ల శంకర్, ఎండి పాషా, అవురండి సోములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పది పరీక్షలు

*చిట్యాల, మార్చి 21, ప్రభాతవార్త*

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మున్సిపల్ కేంద్రంలో మొత్తం మూడు కేంద్రాలలో పరీక్షలను నిర్వహిస్తున్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 150 మంది, గ్రీన్ గ్రో హైస్కూల్లో 160 మంది, న్యూ లిటిల్ ఫర్ స్కూల్ నందు 133 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. మొదటిరోజు తెలుగు పరీక్ష 433 విద్యార్థులకు గాను పూర్తి సంఖ్యలో పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

*చండూరు రూరల్,21మార్చి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలోగల శ్రీ రామలింగేశ్వరస్వామి



జాతర హుండీ లెక్కింపును దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం నిర్వహించారు. దేవాలయానికి కొబ్బరికాయల వేలం పాటద్వారా రూ.50,6000,కొబ్బరి ముక్కలద్వారా రూ.38000,లడ్డు పులిహోర రూ.3,5ఉ2000,ఫోటో కెమెరారూ.18వేలు,కళ్యాణ కట్నాలు రూ.56,476,రథోత్సవం కట్నాలు రూ.2,88,828,తై బజార్ రూ.46,447,కోడెల వేలం రూ.63,569,అభిషేకం టికెట్స్ రూ.1,23,200,అర్చన టికెట్స్ రూ.88,700,హుండీ రూ.3,15,238,పాత హుండీ ద్వారా రూ.48410లతో కలిపి,మొత్తం రూ.19,44,868 ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి నాగిరెడ్డి తెలిపారు. జాతరను విజయవంతం చేసినందుకు ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్యలింగారెడ్డి,కమిటీ సభ్యులు బోయపల్లి రాములు,జిల్లా నర్సింహా,పోలోజు నర్సింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

# యరుగండ్లపల్లి అంగన్వాడీ టీచర్‌కు బెస్ట్ అవార్డు

*మర్రిగూడ,21మార్చి,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలం యరుగండ్లపల్లి అంగన్వాడీ టీచర్ కాకులవరం రజితకు బెస్ట్ అవార్డు పురస్కారాన్ని నల్లగొండ జిల్లా అధికారిణి కె.కృష్ణవేణి శుక్రవారం అందజేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రజితను శాలువాలతో సన్మానించి మెమొంటును అందజేసి పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి సిడిపివో సక్కుబాయి, మర్రిగూడ సూపర్వైజర్ యశోద,తదితరులు పాల్గొన్నారు

# నూతన సిఐ ఆదిరెడ్డికి సన్మానం

*చండూరు,21మార్చి,ప్రభాతవార్త:*




చండూరు నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆదిరెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం శాలువాతో సన్మానించారు.ఆయన వెంట మార్కెట్ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు ఉన్నారు. సిఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీ నాయకులు,మండల ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో శ్రీవాణి విద్యార్థుల విజయకేతనం

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**

శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో సుల్తానాబాద్ లోని శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. డిగ్రీ ఐదవ సెమిస్టర్ బిఎస్ సి ఎంపిసిఎస్ విభాగంలో 9.0 తో మేకల మనుష ప్రథమ స్థానంలో నిలచింది. బిఎస్సి బీజెడ్ సి విభాగంలో 8.76 తో అక్షయ ప్రథమ స్థానంలో నిలవగా బికామ్ కంప్యూటర్ విభాగంలో 8.69 తో నోముల భావన ప్రథమ స్థానంలో, డిగ్రీ మూడవ సెమిస్టర్ బికాం కంప్యూటర్ విభాగంలో 8. గొడుగు జ్ఞానేశ్వరి ప్రథమ స్థానంలో నిలిచారు. బిఎస్సి బి జెడ్ సి భాగంలో 8.28 తో వైష్ణవి ప్రథమ స్థానంలో బిఎస్సి ఎంపీసీఎస్ విభాగంలో లో 7.88 తో దేశెట్టి వర్షిత ప్రథమస్థానంలో, డిగ్రీ మొదటి సెమిస్టర్ లో బీకాం కంప్యూటర్ విభాగంలో 8.6 తో కలువల రంజిత్ కుమార్ ప్రథమ స్థానంలో , బిఎస్సి బీజెడ్ సి భాగంలో 7.73 తో మంద సాత్విక ప్రథమ స్థానంలో, బిఎస్సి ఎంపీసీఎస్ విభాగంలో 7.33 తో చిక్కుడు లావణ్య ప్రథమస్థానంలో నిలిచారు. విద్యార్థులను శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ , కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉగాది కానుకగా పేదలకు సన్నబియ్యం పంపిణి చేయనున్న ప్రభుత్వం

*చండూరు,21మార్చి,ప్రభాతవార్త:*



పేదలకు రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగాది పండుగరోజు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.ఉగాది పండుగరోజు నూతన తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా సిఎం ఏప్రిల్ 1వ తేదీనుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపులలో దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం ఇచ్చేందుకు పౌరసరఫరాలశాఖ ఏర్పాటు చేస్తుంది.రేషన్ కార్డులో సభ్యుల సంఖ్యనుబట్టి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇవ్వనున్నారు.గోదాముల్లో పంపిణీకి సిద్ధంగా ఉన్న 8 లక్షల టన్నుల బియ్యం:వానాకాలం సీజన్‌నుండి సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చింది.ఇలా వచ్చిన వడ్లను రైస్ మిల్లుల్లో మరాడించగా,8లక్షల టన్నుల సన్నబియ్యం వచ్చినట్లుగా అధికారుల సమాచారం.రైస్ మిల్లునుండి గోదాములకు ,గోదాములనుండి స్టాక్ పాయింట్లకు తద్వారా రేషన్ దుకాణాలకు సన్నబియ్యం చేరతాయి.

# సిఐటియు నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

*మర్రిగూడ,21మార్చి,ప్రభాతవార్త:*




అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని,ఇది సబబుకాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.మర్రిగూడ మండలంలోని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల నాయకులు సల్వోజు రామలింగాచారిని శుక్రవారం మర్రిగూడ పోలీసులు తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మికులకు కనీస వేతనం,సంక్షేమ పథకాలు అందేవిదంగా చేస్తుందని చెప్పున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇంతవరకు కార్మికులపై శ్రద్ధ చూపకపోవడం ధారుణమన్నారు.పలు రంగాలలో పని చేసే కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో చలో హైద్రాబాద్‌కు తరలి వెళ్లి తమ గోడు విన్నవించుకుందామని,అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైద్రాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా తెల్లవారేసరికి ఇంటికి వచ్చి అరెస్టు చేయడం సరైందికాదన్నారు.కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అరెస్టుఅయినవారిలో బిల్డింగ్‌వర్కర్స్ యూనియన్ సిఐటియు భూషరాజు లక్ష్మణ్,వనపర్తి జానయ్య,యాచారం మల్లేష్‌లు ఉన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**హుజూర్‌నగర్ రూరల్,మార్చి 21,(ప్రభాతవార్త**

:గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండలపరిషత్ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపీడీఓ లావణ్యకు పలు డిమాండ్ల తో కూడిన మెమోరాండం ను హుజూర్‌నగర్ మండల జిపి కార్మికుల అధ్యక్షుడు షేక్ హోసన్‌మియా తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది వేతనాలకు బడ్జెట్ కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. పంచాయితీ కార్మికసిబ్బంది ని 2వ పిఆర్‌సి పరిధిలోకి తీసుకువచ్చి ,జీవో నెం.510 సవరించాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని డిమాండ్ చేశారు. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ ల్లు కల్పించి కారోబార్, బిల్‌కలెక్టర్, సహాయం కార్యదర్శులు గా నియమించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగభద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు, ఇన్సూరెన్స్ ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించి, పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు. జీపీ కార్మికులకు కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయితీల అవసరాలను బట్టి కార్మికుల సంఖ్యను పెంచాలని ఆన్లైన్లో నమోదు కాని కార్మికులు పేర్లను నమోదు చేసి వారికి వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులం దరికీ ఇందిరమ్మఇండ్లు, ఇండ్లస్థలాలు కేటాయించా లని, అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగఅ వకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 25 న హైదరాబాదు లోని ఇందిరాపార్కు లో రాష్ట్రధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ధర్నాకు కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరారెడ్డి ,కొండలు, కనకయ్య ,మట్టయ్య ,నాగరాజు, గోపాల్ ,సునీల్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## బూరుగడ్డలో ఘనంగా గోపూజ



**హుజూర్‌నగర్ రూరల్,మార్చి 21,(ప్రభాతవార్త):**

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రము లో సాంప్రదాయబద్ధంగా గోపూజ ను నిర్వహించారు. శుక్రవారం స్వామివారికి ప్రాతఃకాలపూజ, నిత్యఅర్చనల అనంతరం గోపూజ మహోత్సవం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజల్లో దాతలు మంచాల శ్రీధర్ కవిత ,గోపగాని యాదగిరి మాధవి లత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి భక్తులకు స్వామి వారి దర్శనం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలో ఏప్రిల్ 1నుంచి ఏడాదిపాటు లడ్డుపులిహోర ప్రసాదములు అమ్ముకునే హక్కుని కోదాడ మండలం కొమరబండ గ్రామానికి చెందిన బుశ్య శ్వేత అనిల్‌కుమార్ కు హక్కుపత్రాన్ని అందించారు. వేలంపాట ద్వారా దేవాలయానికి రూ35 వేలు లభించినట్లు ఆలయచైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరీగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఆలయఅర్చకులు హరీష్ కుమారాచార్యులు, ఈవో ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం, గురుస్వామి, వినోద్, వీరబాబు, యలమంచమ్మ, అనసూర్యమ్మ, అనిత, యశోద, అశ్విని, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే అక్రమ అరెస్టులా?



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 21**

తెలంగాణ రాష్ట్రంలో బిల్డింగ్ కార్మికులు, ట్రాన్స్పోర్ట్, హమాలి, సెక్యూరిటీ గార్డ్స్ తదితర అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేడు సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో మహాధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ మాట్లాడుతూ ఈ మహాధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎక్కడికక్కడే సిఐటియు నాయకులను అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లో నిర్బంధించడం నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్మిక నేతలను అరెస్ట్ పైన ప్రభుత్వం దృష్టి పెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించడం పైన దృష్టి పెట్టాలని అన్నారు

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం



**కొండమల్లేపల్లి,21మార్చి,(ప్రభాతవార్త:**

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఏగత ప్రభుత్వ ఆనవాయితీనే కొనసాగించారని ,ఫీజ్ రీయంబర్స్‌మెంట్స్, మెస్ చార్జీలపై స్పష్టత కరువైందని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కోకన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సాగర్ -హైదరాబాద్ రోడ్‌పై మండల కమిటీ ఆధ్వర్యంలో పత్రాలను దహనం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిధులతో విద్యాభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక మెస్, భవనాలు, ఖాళీల భర్తీ ,మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారని, వాటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిధులు సరిపోవని అన్నారు. ఈ నిధులతో యూనివర్సిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి నోచుకోవని, ప్రభుత్వ విద్యను ఎలా అభివృద్ధి చేస్తుందో తెలపాలన్నారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ,తక్షణమే బడ్జెట్‌ను సవరించాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాఎలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జొన్నలగడ్డ చరణ్, రామావత్ శ్రీరామ్, సాయిరాం, శరత్, విజయ్, జిల్ల కళ్యాణ్, శివాజీ, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్ర పరిశోధన ప్రయోగశాలను ప్రారంభించిన ఉపకులపతి



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 21**

మహాత్మా గాంధి విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగంలో మెరుగైన పరిశోధనలకు అనుగుణంగా అభివృద్ధి పరచిన ప్రయోగశాలను ఉపకులపతి ఆచార్య ఖాజా హుస్సేన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనబాహుల్యానికి ఉపయుక్తమైన నాణ్యమైన పరిశోధనల అవసరాన్ని గుర్తు చేశారు. సవాళ్లకు పరిష్కారాల దిశగా అధ్యయనం ఉత్తమ ఫలితాలను ఇస్తున్నట్లు రుజువైందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ప్రిన్సిపాల్ డా॥కే.ప్రేమ్‌సాగర్, సైన్సెస్ డీన్ ఆచార్య వసంత, సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, విభాగ అధిపతి డా॥కొప్పుల సత్తిరెడ్డి, డా॥ఎన్.బిక్షమయ్య, డా రమేష్, డా శాంత కుమారి, ఆదిరెడ్డి, వీరస్వామి, డా రూప, డా శివరాం తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 21**



మండలంలోని ఔరవాణీ గ్రామ మాజీ ఎంపీటీసీ ముప్పిడి ఇస్తారి, మాజీ సర్పంచ్ ముప్పిడి పిచ్చమ్మ ప్రథమ వర్ధంతి జ్ఞాపకార్థంగా వారి దత్తపుత్రిక చింతకింది పుష్పలత లింగయ్య, సోదరుడు ముప్పిడి మారయ్య ఎల్లమ్మ లు 20 మంది వికలాంగులకు, నిరుపేదలకు బట్టలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. గతంలో తన తల్లి ఆర్థికంగా స్థిరపడిన వారికి ఆర్థికంగా సహాయం చేస్తే, తన సహాయం తీసుకున్న వారి చేతుల్లోనే హత్యకు గురికావటం కుటుంబంలో అందరి మనసులకు గాయం చేసింది. ఇక సహాయం చేస్తే నిరుపేదలకు, నిస్సహాయులకు మాత్రమే సహాయం చెయ్యాలి అని నిర్ణయం తీసుకుని ఈ కార్యక్రమంలో ముప్పిడి మారయ్య, ఎల్లమ్మ, పూలిజాల నరసింహ, గణేష్ పార్థు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

**చండూరు రూరల్,21మార్చి,(ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలోగల శ్రీ రామలింగేశ్వరస్వామి జాతర హుండీ లెక్కింపును దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం నిర్వహించారు. దేవాలయానికి కొబ్బరికాయల వేలం పాటద్వారా రూ.50,6000, కొబ్బరి ముక్కలద్వారా రూ.38000, లడ్డు పులిహోర రూ.3,5ఉ2000, ఫోటో కెమెరారూ.18వేలు, కళ్యాణ కట్నాలు రూ.56,476, రథోత్సవం కట్నాలు రూ.2,88,828, తై బజార్ రూ.46,447, కోడెల వేలం రూ.63,569, అభిషేకం టికెట్స్ రూ.1,23,200, అర్చన టికెట్స్ రూ.88,700, హుండీ రూ.3,15,238, పాత హుండీ ద్వారా రూ.48410లతో కలిపి, మొత్తం రూ.19,44, 868 ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి నాగిరెడ్డి తెలిపారు. జాతరను విజయవంతం చేసినందుకు ఆయన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్యలింగారెడ్డి, కమిటీ సభ్యులు బోయపల్లి రాములు, జిల్లా నర్సింహా, పోలోజు నర్సింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన

చిలుకూరు మార్చి 21 ప్రభాతవార్త



ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు చిలుకూరు మండల పరిధిలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సి టీమ్స్ సైబర్ నేరాలపై మరియు గంజాయి డ్రగ్స్ మత్తుమందులు ఆన్లైన్ బెట్టింగులపై పోలీస్ కళాబృందం చే విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై సురభి రాంబాబు మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగు డ్రగ్స్ గుట్కా మత్తుమందుల నిషేధం పట్ల పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు ఎవరైనా వేధింపులకు పాల్పడితే 100కు సమాచారం ఇవ్వాలన్నారు ఆడపిల్లలు మహిళలపై ఆకతాయిలు వేధింపులకు సి టీం నెంబర్ 8 7 1 2 6 8 6 0 5 6 5 కు ఫిర్యాదు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేశవరెడ్డి వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి పోలీస్ సిబ్బంది జ్యోతి వెంకటేశ్వర్లు ఎల్లయ్య గోపయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఇద్దరిపై కేసు నమోదు.

మఠంపల్లి. మార్చి 21 ప్రభాతవార్త.

మఠంపల్లి తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పై దురుసుగా ప్రవర్తించి వారి విధులకు ఆటంకం కలిగించారని మఠంపల్లి తాసిల్దార్ మంగ రాథోడ్ ఫిర్యాదు మేరకు శుక్రవారం మఠంపల్లి ఎస్సై పి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు దీనికి సంబంధించి మఠంపల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి గ్రామానికి చెందిన కాంపాటి సందీప్ అనే వ్యక్తి ఎలాంటి అక్రిడేషన్ కార్డు లేకుండా రాజ్ న్యూస్ విలేకరిని చెప్పి కార్యాలయ సిబ్బంది అనుమతి లేకుండా తాసిల్దార్ కార్యాలయంలోకి వెళ్లి సిబ్బందితో దురుసుగా మాట్లాడి వారి విధులకు ఆటంకం కలిగించారని ఫోటోలు మరియు వీడియోలు తీసి వాటిని మరొక విలేకరి అయిన వెంకట్ యాదవ్ అనే వ్యక్తికి ఆ ఫోటోలను పంపి సోషల్ మీడియాలో పెట్టి సిబ్బందిని బెదిరిస్తున్నారని తాసిల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి. మార్చి 21 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ్మ చెంచులక్షి ్మ సమేత శ్రీ లక్షీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్షీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులుకు ఎల్లవేళలా అండగా ఉంటాం

మోటకొండూర్ మార్చి 21 ప్రభాతవార్త

ముస్లిం సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటామని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు య్నెల్లల సంజీవ రెడ్డి అన్నారు చాడ గ్రామపంచాయతీ పరిధిలోని మసీదు లో సుమారు 150 మంది ఉపవాసాలు ఉండే ముస్లిం సోదరులకు శుక్రవారం య్నెల్లల సంజీవ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మజీదుకు కౌంపాండ్ వాల్ నిర్మాణానికి సహకరించాలని ముస్లిం సోదరులు కోరగా ఆర్థిక సహాయం అందిస్తమని తెలిపారు.గతంలో కూడ అశుర ఖానకు కూడ సహకారం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ ,మాజీ ఎంపి పి వీసం వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శశిదర్ రెడ్డినేమ్మాని సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ శర్మ,శ్రీనివాస్ రెడ్డి, విఠల్ రెడ్డి, రాంరెడ్డి, ఆకుల శ్రీనివాస్, మహమ్మద్ పాషా,ఇసూబ్,ఆబిద్, ఉస్మాన్, మహమూద్,బురాన్,బషీర్, జాహంగీర్,అన్వర్,సోహేల్,

## విద్యార్థులకు ప్రోత్సాహంగా సువెన్ కంపెనీ సేవలు అభినందనీయం



మునగాల మార్చి 21 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కు ప్రోత్సాహకం గా సువెన్ ఫార్మాసిటికల్ కంపెనీ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆద్వర్యంలో షూ,టై, బెల్టు, నోటుబుక్సు,పరీక్ష పాడ్స్ , స్టడీ స్టేషనరీ పంపిణీ చేయడం అభినందనీయమని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. మండల పరిధిలోని నరసింహలగూడెం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు అనురాధ అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహకారం అందించి ప్రోత్సహించడం హర్షించదగ్గ విషయం అన్నారు.విద్యార్థులు ఉన్నత ఆశయాలతో లక్ష ్య సాధన వైపు పయనించాలని కోరారు. చదువులు మెరుగైన ప్రతిభ కనబరచడం కోసం ఇలాంటి సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ పాఠశాల ఉపాధ్యాయులు గోళ్ళమూడి. రమేష్ బాబు,తూము. శ్రీనివాసరావు,మిట్ట గడుపుల ప్రకాశం,ఏలె .హరికృష్ణ, బొల్లేద్దు .శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి పంచాయతీ కార్మికులంతా సిద్ధం కావాలి

అనంతగిరి మార్చి 21 ప్రభాత వార్త :



రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుఈనెల 25న పంచాయతీ కార్మికులంతా అసెంబ్లీ ముట్టడికి సిద్ధం కావాలని మండల యూనియన్ అధ్యక్షుడు డేగ అనుమంతు పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఎంపీడీవో షేక్ సుష్మాకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డేగ హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న తరుణంలో పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో డి హనుమంతు యాదవ్ ఎన్ ఉపెందర్, కె కిరణ్, కె ఏసమ్మ, కె రేణుక, సిహెచ్ ఉమారాణి పాల్గోన్నారు.

## సొసైటీ అభివృద్ధికి సహకరించాలి



చిలుకూరు మార్చి 21 ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చిలుకూరు అభివృద్ధికి పాలక వర్గంతో పాటు రైతులు సహకరించాలని సొసైటీ చైర్మన్ అలస కాని జనార్ధన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు జమ ఖర్చుల నివేదికను సమావేశంలో చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో సీఈవో సిలువేరు లక్షీ ్మనారాయణ డైరెక్టర్లు కస్తూరి సైదులు కోడారు రాంబాబు గొర్రె శ్రీనివాసు ధర్మావతు రమే రైతులు అలసకాని వెంకటయ్య కస్తూరి నరసయ్య కొల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



మునగాల మార్చి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సింహాపురం లో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ లాల్ బీ. ( లాలమ్మ) పెద్ద కర్మ కు ఆర్థిక సహకారంగా 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి కోదాడ నియోజకవర్గం. మాజీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ సమాచారం అందించడంతో బియ్యం అందించినట్లు తెలిపారు. తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుంది అని అన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని ఇటీవల పార్టీ చేపట్టిన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లో కోదాడ నియోజకవర్గం మొదటి వరుసలో నిలిచిందని తెలిపారు .పార్టీ సభ్యులు గా చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని. కార్యకర్తలు ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయలు బీమా సౌకర్యం ఉంటుందన్నారు .ఈ కార్యక్రమం లోసామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ బిజేపి నాయకులు జల్లా జనార్దన్ రావు. షేక్ ఉమార్ సలీం, షేక్ అజీజ్ మియా ,షేక్ హుస్సేన్ మియా, షేక్ మదర్ సాహెబ్ షేక్ బాబా, జాన్ బీ, ఇమాంబీ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ముందస్తు అరెస్ట్ సరైంది కాదు



మునగాల మార్చి 21 ప్రభాతవార్త

అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, వేల్ఫార్ బోర్డు సంక్షేమ పథకాలు అమలు చేయాలని. చేపట్టిన ధర్నాకు పోలీసులు ముందస్తు అరెస్టు చేయటం సరియైనది కాదని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, వెల్ఫ ర్ బోర్డులో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు .రాష్ట్ర ప్రభుత్వం హామీ ప్రకారం ప్రతి ఆటో డ్రైవర్లకు సంవత్సరమునకు 12000 / రూపాయలు ఇవ్వాలని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు 5000/ రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, అడ్డాలకు స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, నాయకులు షేక్ సైదా, షేక్ జాన్ బాషా, బచ్చలకూర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దు.

కోదాడ, మార్చి 21, ప్రభాతవార్త




విద్యార్థులు పరీక్షల్లో మానసిక ఒత్తిడికి గురికావద్దని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి, పదవ తరగతి ఫలితాలలో మంచి మార్కులు సాధించాలని రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంతా రెడ్డి అభిప్రాయంవడ్డారు. శుక్రవారం పది పరీక్షల సందర్భంగా రేస్ అకాడమీ బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారన్నారు. విద్యపైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు.ప్రతి విద్యార్థి నిరంతరం కష్టపడుతూ, ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి కోదాడ పట్టణానికి రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని ఆకాంక్షి ంచారు. ఇంటర్మీడియట్ బోధనలో భాగంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు రేస్ ఐఐటి కళాశాల ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ స్వేచ్ఛా రెడ్డి, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కె శివ శంకర్., తాటికొండ శ్రీనివాస్, వెంకట్, బెల్లంకొండ కాశయ్య రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, నాగేశ్వరరావు త్రివేణి , ప్రత్యూష , తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

.వేములపల్లి, మార్చ్ 21ప్రభాత వార్త:



ఆశావర్కర్ల న్యాయమైన సమస్యలు అన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశావర్కర్లు ధర్నా నిర్వహించి అనంతరం ఆసుపత్రి డాక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్ల కు 26000 రూ.ల కనీస వేతనం ఇవ్వాలన్నారు.పీఎఫ్ , ఈఎస్ఐ తో పాటుగా ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.పెండింగ్ లో ఉన్న పల్స్ పోలియో లెప్రసీ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు.సంవత్సరానికి 2 జతల యూనిఫాం ఉచితంగా ఇవ్వాలన్నారు.టీబీ టెస్టులకు సెపరేట్ గా వర్కర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న,నాయకులు వడ్డగానిసైదులు,అయితగానివిష్ణు,ఆశావర్కర్లు రాధిక, లక్ష్మీ శ్రీ,రజిత,సుజాత,నాగమ్మ,నాగమణి,జయమ్మ,మంగమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాగతం పలకనున్న కాంగ్రెస్ నాయకులు

.మాడుగులపల్లి, మార్చి 21ప్రభాత వార్త

.నల్లగొండ డీ సి సి అధ్యక్షులు కాంగ్రెస్ నాయకుడు కేతావత్ శంకర్



నాయక్, ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికై నాక, తొలి సారి మండల కేంద్రానికి వస్తున్న సందర్బంగా శనివారం మధ్యాన్నం మూడు గంటల కు, టోల్ ప్లాజా నుంచి కుక్కడం వరకు ఘనంగా స్వాగతం పలకనున్నట్లు, అందుకు మండలంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావాలని పిలుపునిచ్చిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి. ఈ మేరకు ఎమ్మెల్సీ ని తన కార్యాలయంలో కలసి పుష్ప గుచ్చం అందచేసిన మండల నాయకులు, రామ చంద్రా రెడ్డి, చింత కాయల సతీష్, యల్లా రెడ్డి మొదలగువారున్నారు.

## పది పరీక్షలు ప్రారంభం

త్రిపురారం. ప్రభాతవార్త:

పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మండల



కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం తో పాటు కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో ఘన పరీక్షా కేంద్రంలో 363 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా తెలుగు పరీక్షకు స్థానికజిల్లా పరిషత్ పాఠశాల పరీక్ష కేంద్రంలో 190/188 మంది, తెలంగాణ ఆదర్శ పాఠశాల పరీక్షకేంద్రంలో 173/171 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా నలుగురు విద్యార్థులు గైరాజరైనట్లు మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తెలిపారు. తొలి రోజు పరీక్షలకు విద్యార్థులు నిర్ణీత సమయం కంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకొని తమ హాల్ టికెట్ నెంబర్ చూసుకొని నిర్దేశించిన తరగతిగదు ల్లో కి వెళ్లారు. ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రాన్ని నల్గొండ జిల్లా కేంద్రం నుండి వచ్చిన ఫ్లైయింగ్ స్క్వాడ్ కే నరసింహ సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును, చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంది. పదవ తరగతి పరీక్షల దృష్ట్యా మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేశారు.

## ఆశావర్కర్ల సమస్యల పై వినతిపత్రం అందచేత

.మాడుగులపల్లి, మార్చి 21ప్రభాత వార్త.



ఆశావర్కర్ల న్యాయమైన సమస్యలు అన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని .శుక్రవారం పాములపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశావర్కర్లు ధర్నా నిర్వహించిన,అనంతరం పి ఎచ్ సి డాక్టర్ సత్యనారాయన కు వినతి పత్రం అందచేసిన ఆశా వర్కర్లు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్ల కు 26000 రూ.ల కనీస వేతనం ఇవ్వాలన్నారు.పీ ఎఫ్ , ఈఎస్ఐ తో పాటుగా ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్ లో ఉన్న పల్స్ పోలియో, లెప్రసీ, బిల్లులను, వెంటనే చెల్లించాలని సంవత్సరానికి 2 జతల యూనిఫాం ఉచితంగా ఇవ్వాలని .టీబీ టెస్టులకు సెపరేట్ గా వర్కర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు కోటమ్మ, సైదమ్మ, రజిత,గోవర్ధన,సరిత,శోభ,వెంకటమ్మ,గణిత,కవిత తదితరులు పాల్గొన్నారు

## రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ద్యానోత్సవం

మాడుగులపల్లి, మార్చి 21ప్రభాత వార్త




మండల కేంద్రంలో ఈ నెల 27,28,29 తారీఖుల లో మూడు రోజుల పాటు ద్యానోత్సవం కార్యక్రమం ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమం ఉదయం ఎనమిది న్నర నుంచి తొమ్మిది న్నర నుంచి వరకు ఉంటుందని, ఇక్కడ ధ్యానం వలన కలిగే లాభాలు, ఆధ్యాత్మికత వలన కలిగే ప్రజనాలను వివరించ నున్నట్లు పూర్తిగా ఉచితమని ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగ పరచుకోవలసినది ,హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, రామచంద్ర మిషన్ నిర్వాహకులు తెలియచేశారు.

## నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

### ఆమనగల్లు గ్రామపంచాయతీ రికార్డులు సీజ్ చేసిన ఎంపీఓ జయలలిత

వేములపల్లి, మార్చ్ 21ప్రభాత వార్త

:అమనగల్లు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని ఎంపీఓ జయలలిత అన్నారు.వేములపల్లి మండలంలోని అమనగల్లు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని అమనగల్లు గ్రామ ప్రజలు ఇటీవల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు 2024 నవంబర్ 06 తేదీన ఫిర్యాదు చేశారు.డిఎల్పిఓ ఆదేశాల మేరకు వేములపల్లి మండల పంచాయతీ అధికారి జయలలిత శుక్రవారం ఆమనగల్లు గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులు,నిధుల దుర్వినియోగం నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు.వారి ఆదేశానుసారం తదుపరి చర్య రికార్డులను డిఎల్పిఓ కు సమర్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

## ఘనంగా పైలాన్ ఎల్లమ్మ తల్లి కళ్యాణం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 21



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని పైలాన్ శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం జమదగ్ని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పెద్దల సహకారంతో ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తుల సహాయ సహకారాలతో ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని కొలుచుకున్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 21



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు .శుక్రవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నార్కెట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## ఉప కులపతికి క్రీడాకారుల కృతజ్ఞతలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 21



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ మరియు పీజీ కళాశాలల విద్యార్థులు ఆయా విభాగాలలో రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించి తదుపరి పోటీలకు సిద్ధమవుతున్నారు.ఈ సందర్భంలో విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణాలను అభివృద్ధికి చేపట్టిన చర్యలకు కృతజ్ఞతగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్‌ను కలిశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ప్రవళిక,సింధు,రాజేశ్వరి, అఖిల,స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ హరీష్ కుమార్,ఆచార్య సోమలింగం,డా మురళి,డా శ్రీనివాసరెడ్డి,డా శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఆశ వర్కర్ల కు ఉద్యోగ భద్రత కల్పించాలి



నేరేడుచర్ల మార్చి 21 ప్రభాతవార్త

ప్రభుత్వం ఆశ ,అంగన్వాడీ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు, శుక్రవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డి లింగ నాయక్ తో కలిసి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న అంగన్వాడి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు, రాష్ట్రంలో అంగన్వాడి ఆశా వర్కర్ల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్, విఆర్ఎస్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి అనేక సమస్యలతో నానా అవస్థలకు గురవుతున్నారని, తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న అంగన్వాడీ ఆశలన్ని ఒక్కొక్కటిగా ఆవిరి అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు, విద్యా విధానంలో కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నడవడం విచారకరమని అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఐసిడిఎస్ పథకాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగంగానే జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని పీఎం శ్రీ పథకాన్ని రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలలో శ్రీకారం చుట్టిందని, మొబైల్ అంగన్వాడి పేరుతో కొత్త విధానాన్ని తెస్తుందని దీనివల్ల స్లమ్ ఏరియాలో ఉన్న పేద పిల్లలకు అంగన్వాడి సేవలకు దూరం అవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కర్లకు రావాల్సిన 10 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఆశ వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం 18 వేల తో పాటు టార్గెట్ లాంటి సమస్యలపై ఉద్యమాలు చేస్తున్నారని దీనితో రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి పరిష్కారానికి ఐఏఎస్ అధికారులతో కమిటీ వేసి ఆ ప్రతిపాదన ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించినప్పటికీ అమలకు నోచుకోలేదని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు

## హుజూర్ నగర్ వార్త

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి



నేరేడుచర్ల, మార్చి 21 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గ్యారెంటీల లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని జానల్ దిన్న గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద్ర పని చేస్తున్న కూలీలను కలిసిన సందర్భంగా మాట్లాడుతూ. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం కూలీలు ఎదురు చూస్తున్నారని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ. 12వేలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంత వరకు కేవలం జాబ్ కార్డు ఉన్నవారికి మాత్రమే ఈ పథకాన్ని ఇవ్వాలని చూస్తుందని అలా కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జిలకర రామస్వామి, మాజీ ఎస్ఎంసీ డైరెక్టర్ రమావత్ అశోక్ నాయక్, సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు లంకెపల్లి నాగార్జున తదితరులు ఉన్నారు.

### ఘనంగా లక్ష కుంకుమార్చన- ఎదుర్కోళ్లు ఉత్సవం





మేళ్లచెరువు మార్చి 21 ప్రభాతవార్త

మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం 27 వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవముల కార్యక్రమాల్లో భాగంగా లక్ష కుంకుమార్చన, ఎదుర్కోళ్ల ఉత్సవం, సుదర్శన హవనము, హనుమత్ వాహన సేవలు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, నిత్యపూర్ణాహుతి, గుడి సేవ లు, విశేష అర్చనలు, పూజలు, వేద పండితుల మంత్రోచ్చరణలతో, మేళతాళములు, మంగళ వాయిద్యములతో, గోవిందనామ స్మరణతో అత్యంత ఘనంగా జరిగా యి. ఈ కార్య క్రమాల్లో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, వినోద్‌రావు భార్గవి, మునగాల రామమోహన్‌రావు అరుణ, ఎరబెల్లి మురళీధర రావు పటేల్, కాచవరపు బాబూరావు నిర్మల, నందనముడి శ్రీనివాసరావు అనురాధ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, ముడుంబై వెంకట కృష్ణమాచార్యులు, రంగనాధాచార్యులు, నర్సింహారంగాచార్యులు, మధుసూదనాచార్యులు, కల్వకుంట్ల వరప్రసాదాచార్యులు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమ న్నారాయణ రామానుజ చినజీయర్ స్వామివారి శిష్య బృందం, పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ ఇఫ్తార్ విందు



నేరేడుచర్ల మార్చి 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని జాన్‌పహడ్ రోడ్డులో గల మసీదులో శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు, ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూరంజాన్ పవిత్ర మాసంలో ఎంతో నియమ నిష్ఠలతో ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఇవ్వడం ఆనందదాయకమని పేర్కొన్నారు, ఈ ఇఫ్తార్ విందులతో హిందూ ముస్లింలు ఐక్యతతో సోదర భావం పెంపొందుతుందన్నారు ఈ కార్యక్రమంలో జనసైనికులు దాసరివాసు నాయుడు. సాయి చరణ్. రాకేష్ నాయుడు. అంజి . మధు. కొమ్రరాజు శ్రీను మత పెద్దలు షేక్ ఇబ్రహీం . ఖదీర్. హనిఫ్ ముక్తి సోయంబ , ఖలీం, ఇస్యాక్ ముస్లిం పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు !!

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల మార్చ్ 21 ప్రభాతవార్త

నేరేడుచర్ల ముకుందాపురం 11 కెవి సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్ ఏర్పాటు పనులు జరుగుతున్నందున సోమవరం11కెవి , 11కెవి కల్లూరు ఫీడర్ల పరిధిలో ఈనెల 22 శనివారం సాయంత్రం 300గంటల 6 00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నందున వినియోగదారులు సహకరించాలని నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇంచార్జ్ ఏ ఈ పందిరి శ్రీనివాస్ శుక్రవారం సాయంత్రం తెలిపారు

### ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

నేరేడుచర్ల మార్చి 21 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలలో భాగంగా



శుక్రవారం నేరేడుచర్ల లో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో మూడు పరీక్షా కేంద్రాల లో 580 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశారు. తొలి రోజు తెలుగు పరీక్షకు ఒకే ఒక్క విద్యార్థి గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి పి.సత్యనారాయణరెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులు, ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 197 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వంద శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 163 మంది విద్యార్థులకు గాను ఒక విద్యార్థి గైర్హాజరు కాగా 162 మంది పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ఐ రవీందర్ నేతృత్వంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 19వ వార్డు పరిధిలోని శ్రీనగర్ కాలనీలో గల మజీద్ మీర్ తాహిర్ అలీలో రంజాన్ ఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లింలకు వార్డు కా ంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్, గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్ ఇఫ్తార్ విందు శుక్రవారం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారం, స్థానిక వార్డ్ ఇంఛార్జ్ వల్లపుదాసు కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో వార్డులో అభివృద్ధి పనులకు నిధులు మం జూరు చేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. వార్డు ఇంఛార్జ వల్లపుదాసు కృష్ణగౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలను లెక్కచేయకుండా కఠినమైన ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. హిందు- ముస్లిం ఐక్యతతో అభివృద్ధివైపు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత పె ద్దలు ఖాసింఖాన్, ఖాసిం అలీ, ఆసిఫ్, మీరావళి, సత్తార్, షేక్ రఫీ, రసూల్, అబ్దుల్లా, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, రమేష్, జబ్బార్, బషీర్, జాఫర్, బాబూరావు పాల్గొన్నారు.

### 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో శు క్రవారం ఉదయం రాష్ట్రవ్యాప్త 10వ తరగతి పరీక్షల ప్రారంభంలో భాగంగా 3 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్ష కేంద్రాలను ఎస్ఐ జి.ముత్తయ్య పరిశీలించి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి విద్యార్దులు పరీక్షలు రాయాలని, ఎలాంటి ఒత్తిళ్లు పెట్టుకోవద్ద ని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని, గుంపులు గుంపులుగా పరీక్ష కేంద్రాల వద్ద ఉండవద్దని స్థానికులకు సూచించారు. పట్టణం లో అన్ని జిరాక్స్ సెంటర్లు పరీక్షలు జరిగే సమయంలో మూసి ఉంచాలని కోరారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు అందరు సహకరించాలని కోరారు. పరీక్ష కేం ద్రాల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు.

### పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

గరిడేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :



మండలంలో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన వసతులను ఏర్పాటు చేశారు. గరిడేపల్లిలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గరిడేపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 131 మంది విద్యార్థులకు 131 మంది హాజరయ్యారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 104 మంది విద్యార్థులకు ఒక విద్యార్థి పరీక్షకు హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాన్ని ఎంఈఓ చత్రు నాయక్, ఎస్సై చలికంటి నరేష్ లు పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ చత్రు నాయక్ తెలిపారు.

# జెమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి



**రాజాపేట, మార్చి 21 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రం లోని గెస్ట్ హౌస్ లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమం యొక్క కార్యశాల ఏర్పాటు శుక్రవారం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా నాయకులు పాశం భాస్కర్ గారు పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణ కోసం మాజీ రాష్ట్రపతి రాం నాథ్ కోవిథ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పదం లో ముందుకు పోతుంది అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ అనుకూల కార్యక్రమాలకు ఎప్పుడు వ్యతిరేకంగా ఉంటుంది అన్నారు. అంబేద్కర్ కూడా జమిలి ఎన్నికలతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అని విశ్వసించే వారు అని అన్నారు. దేశ స్వాతంత్రం తర్వాత జరిగిన ఎన్నికలు జమిలి పద్ధతి లోనే జరిగేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అధికార దాహం తో ఆ జమిలి వ్యవస్థను విచ్చినం చేసారని తెలిపారు. పార్టీలకి అతీతంగా జమిలి ఎన్నికల పైన ఉన్న సందేహాలు నివృతం చేయాలని సూచించారు. వన్ నేషన్ వన్ ఎలెక్షన్ తో దేశం ఆర్థిక పురోగతిని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన జరగగా మేకల రమేష్ మాట్లాడారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ చాపురం శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల నరసింగరావు, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి , బిజెపి ఎస్టి సెల్ రాష్ట్ర నాయకులు బుక్యా శ్రీను నాయక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్యా దాచేపల్లి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి, రాజం నగేష్ యాదవ్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, మండల బీసీ మోర్చా అధ్యక్షులు కాకళ్ల నవీన్, బీజేవైఎం మండల అధ్యక్షులు మార్క శివ, దిడ్డి సత్యనారాయణ, చిగుళ్ల బీరప్ప, జెన్నె సిద్ధులు, బిమాగాని శివ, బూరుగు వెంకట్, దండే సంపత్, రంగ నరేష్ గౌడ్, సంగెం వేణు, ఐరేని శ్రీధర్, పోచంగల్ల బాబు, ఉప్పరీ మల్లేశం, కోయ ఉపేందర్, బొమ్మగాని రవికుమార్, పిట్టల పోషయ్య, తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల బీజేపీలో చేరగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు.




## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



**తుర్కపల్లి, మార్చ్ 21 ప్రభాతవార్త**

పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమైనాయి. తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 177 మంది విద్యార్థులకు గాను 177 మంది. రాంపూర్ తండాలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 205 మంది విద్యార్థులకు 204 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ మాలతి తెలిపారు. పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిసాయని తెలిపారు

## రూప్లా నాయక్. అభినందించి సత్కరించిన విప్ బీర్ల



**రాజాపేట, మార్చి 21 ప్రభాతవార్త**

ఇరిగేషన్ డి. ఈ. రూప్లా నాయక్ హర్యానా రాష్ట్రంలో ఛాంపియన్షిప్ సాధించి ప్రత్యేకంగా గుర్తింపు సాధించడంతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఇరిగేషన్ డి.ఈ రూప్లా నాయక్ 2 మెడల్స్ ను సాధించినట్లు చెప్పారు. ఐదు కిలోమీటర్ల విభాగంలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డుతో, 1500 మీటర్ల పరుగు పందెంలో మాస్టర్ గేమ్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్షిప్ 2025 ను దక్కించుకొని గోల్డ్, సిల్వర్ మెడల్ లను కూడా పొందినట్లు చెప్పారు. ఏఐసిఎస్ అథ్లెటిస్ స్టేట్ ఛాంపియన్షిప్ ను రూప్లా నాయక్ సాధించినట్లు వివరిస్తూ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఇంజ నరేష్ కుమార్ తదితరులున్నారు.

## క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దేవే ప్రభుత్వ పాఠశాలలు



**రాజాపేట, మార్చి 21 ప్రభాతవార్త**

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు క్రమశిక్షణ కల్గిన పౌరులుగా తీర్చిదిద్దేవే ప్రభుత్వ పాఠశాల అని రాజాపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సట్టు జయంత అన్నారు. శుక్రవారం నెమిల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజనం పరిశీలించి సంతృప్తి చెంది పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం పౌష్టికహారం అందించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి రోజు పేద పిల్లలకు రాగి జావా, కోడిగ్రుడ్లు అందించేలా ప్రాధనోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకోవడం పట్ల అభినందించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమ్మిలిత విద్య తో పాటు రవాణాభత్యం, స్టైఫండ్, రీడర్ సదుపాయాలు, సహాయాపకారణాలు ప్రభుత్వము అందిస్తుందన్న విషయాల పై అవగాహన కల్పించినారు. రికార్డులను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నెమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ ఉపాధ్యాయులు మమత, భార్గవి, రజిత, సుజాత క్లస్టర్ రీసోర్స్ పర్సన్ జమాల్పురం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



**ఆలేరు, మార్చ్ 21 ప్రభాత వార్త**

ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. అసెంబ్లీ ముట్టడి భగ్నం చేయడానికి విద్యార్థి గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయించడం పట్ల పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ఎలా అందిస్తారని అన్నారు. సంక్షేమ హాస్టల్లో ,గురుకులాలకు సొంత భవనాలు లేక అధ్య భవనాలు కొనసాగుతున్నాయని ,వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా రంగంలో తక్కువ బడ్జెట్ నిధులు కేటాయించడం వల్ల అవి కనుమరుగయ్యే పరిస్థితి ఉందని అన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా అలసత్వం వహిస్తున్నారని అన్నారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం ఒక్కో యూనివర్సిటీ కి 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి కనీసం 20!! నిధులు కేటాయించాలని కోరారు. అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి నాయకులు వెంటనే విడుదల చేయాలని, అక్రమ అరెస్టులను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

**ఆలేరు మార్చి 21 ప్రభాతవార్త**



ఆలేరు మండలం మంతపురి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జెడ్పి సీఈవో శోభారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ త్వరగా పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో నర్సరీని సందర్శించి ఉపాధి హామీ, మంచినీటి సరఫరా పై సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, కార్యదర్శి పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు.



**ఆలేరు మార్చి 21 ప్రభాతవార్త**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణం లో వున్నా మర్కజ్ మజీద్ ఆవరణంలో ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ



**రాజాపేట, మార్చి 21 ప్రభాతవా ర్త**

రాజపేటలోకృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శుక్రవారం ఐ. ఈ. ఆర్. టి. సంధ్యారాణి వివరాలు చెప్పారు. సహిత విద్యా కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నడవలేని పిల్లలకి కాలిపర్స్ రోలేటర్స్ ట్రై సైకిల్ ఇతరులకు బ్రెయిలీ కిట్టులను అందజేసినట్లు వివరించారు. కార్యక్రమానికి దివ్యాంగ విద్యార్థులు తల్లిదండ్రులు బోధిస్తున్న ఇంక్రీజ్ ఎడ్యుకేషనల్ రిసోర్స్ పర్సన్స్ హాజరైనట్లు చెప్పారు. కలెక్టర్ చేతుల మీదుగా పరికరాలు అందుకోవడం సంతోషంగా ఉందని పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు చెప్పారు

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఫ్లయింగ్ స్క్వాడ్

**రాజాపేట, మార్చి 21 ప్రభాతవా ర్త**

రాజపేట మండలంలోని మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను శుక్రవారం తెలుగు పరీక్ష సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ నాగవర్ధన్ రెడ్డి బృందం ఆకస్మికంగా సందర్శించారు. నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సై అనిల్ కుమార్ రఘునాథపురం రాజపేటలోని పరీక్షా కేంద్రాల పరిసరాలను పోలీసు బృందంతో కలిసి పరిశీలించారు. పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గుర్తు చేశారు. ఓడు పరీక్షా కేంద్రాలలో ఇద్దరు బాలికలు గైర్హాజరైనట్లు ఎంఈఓ చందా రమేష్ తెలిపారు. అందులో ఒకరు ఇటీవల మృతి చెందాగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరీక్ష రాసేందుకు సెంటర్ లోకి వెళుతున్న సమయంలో ప్రతి విద్యార్థిని ఎంఈఓ చందా రమేష్ బృందం చెక్ చేశారు.

## జోగి రెడ్డికి ఘన నివాళులు

**మోటకొండూర్ మార్చి 21 ప్రభాత వార్త**

తేర్యాల గ్రామంలో సీనియర్ నాయకులు జోగి రెడ్డి పదో రోజు సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు జోగిరెడ్డి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో నిబంధనత నాయకుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధ గాని మాణిక్యం, శనిగల భాగ్యమ్మ ,ఎండి శంషుద్దీన్, జైపాల్ రెడ్డి, దొంతి కమలాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పల్లపాటి వంశీ, శంకరయ్య, శీను, తదితరులు పాల్గొన్నారు

## జలంధర్ కు ఓయూ డాక్టరేట్ ప్రదానం



కాటపల్లి గ్రామం వాసి పచ్చిమట్ల జలంధర్ కు ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు డిపార్ట్మెంట్ డాక్టరేట్ ప్రధానం చేసింది విశ్వవి ద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షు లు ఆచార్య సాగి కమలాకర శర్మ ,ఆచార్య సూర్యా, ధనుంజయ్, ఆచార్య చింతకింది కాశీం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ. విజయలక్ష్మి ్మ, ఆచార్య రఘు,. రీసెర్చ్ స్కాలర్స్ పీజీ విద్యార్థులు జలంధర్ నీ అభినందించారు.

# దేశాన్ని తిరోగమన వైపు తీసుకెళ్తున్న కేంద్ర ప్రభుత్వం

ప్రభాతవార్త , నడిగూడెం,(సూర్యాపేట)

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు,సమాజానికి ఎలాంటి ఉపయోగం లేని విధానాలను అవలంబిస్తూ, ఒకే దేశం ఒకే భాష ఒకే ఎన్నిక పేరుతో ప్రజల మధ్య ఐక్యత లేకుండా విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని మధ్యయుగాల వెపు తీసుకెళ్తూన్నాడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. ఈరోజు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎన్ లో సిపిఎం జిల్లా కమిటీ మరియు మండల కార్యదర్శిల సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. బిజెపియేతర రాష్ట్రాలపై కక్ష గట్టి అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను అప్రతిష్ట పాలు చేస్తుందని అన్నారు. రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ కేంద్రమే పెత్తనం చేయాలని చూస్తుందన్నారు. పెరుగుతున్న ధరలను,నిరుద్యోగాన్ని అదుపు చేయడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాల రద్దు కోసం పోరాడిన సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి రైతాంగం ఢిల్లీలో ఆందోళన చేస్తుంటే బుల్డోజర్లతో రైతాంగ ఉద్యమాన్ని అణగదొక్కుతుందని అన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడానికి చట్టం చేయకపోవడం దుర్మార్గం అన్నారు. కార్మిక రంగంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల వలన కార్మికుల హక్కులు నిర్వీరమవుతున్నాయని అన్నారు. కులం పేరుతో మతం పేరుతో ప్రజలను మభ్యపెట్టె విధానాలను విడనాడాలని అన్నారు. 15 మాసాల రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన తీవ్రమైన వ్యతిరేకతను మూటగట్టుకుందని, ప్రజలు ఆశించిన విధంగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగించడం లేదని అన్నారు. బీసీ రిజర్వేషన్ లు, ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదించడం వరకే



పరిమితం కావద్దని చిత్తశుద్ధితో వాటిని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు తీవ్రతరం చేయాలని, వారి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ఎండగట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను సమీకరించి ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్,వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు,బుర్ర శ్రీనివాస్,కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం,పల్లె వెంకట్ రెడ్డి, షేక్ యాకొబ్, దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు, పాండు నాయక్, మిట్టగడుపుల ముత్యాలు, షేక్ సైదా,బెల్లంకొండ సత్యనారాయణ,జూలకంటి విజయలక్ష్మి ,బచ్చలకూరి స్వరాజ్యం వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్, పార్టీ మండల కార్యదర్శిలు రాపోలు సూర్యనారాయణ,వజ్జే శ్రీను, పోసనబోయిన హుస్సేన్, గుంజ వెంకటేశ్వర్లు, సాయికుమార్,నాగటి చిన్న రాములు,బాలు నాయక్ దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

భారతదేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ,ఎస్టీ వర్గీకరణ బిల్లుకు శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచనల మేరకు పట్టణ యువజన అధ్యక్షులు బొడ్డు సాయి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారు మాట్లాడారు పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలను పట్టించుకోలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ,బీసీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. గణన 42 శాతం ఉందని వారికి కూడా రిజర్వేషన్లు సమాన హక్కు ఉంటుందని



తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రిజర్వేషన్లను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు.రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, రుద్రంగి రవి,కాంగ్రెస్ పార్టీ యువజన నియోజకవర్గ అధ్యక్షులు కరీముల్లా బేగ్,అనంతుల యాదగిరి, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, అయూబ్ ఖాన్, సిరివెళ్ల శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుల ఆమోదం చరిత్రాత్మకం కీసర సంతోష్ రెడ్డి

మోతె మార్చి 21ప్రభాత వార్త...

బీసీ రిజర్వేషన్ల తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామశాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, ఎమ్మెల్యే లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర వేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, సోషల్ మీడియా మోతె మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదు

నాగారం మార్చి 21 ప్రభాత వార్త



దళితులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదు అని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ధమానుకోట గ్రామానికి చెందిన ఈదుల కిరణ్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.భరత్ అనే వ్యక్తి కిరణ్ ను అనేక సార్లు కులం పేరుతో దూషించారని అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. దళిత ఎమ్మెల్యే అయి ఉండి దళితులపై అక్రమ కేసులు పెట్టించడం సిగ్గుచేటు అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు డప్పుకు మల్లయ్య చిప్పలపల్లి చిరంజీవి జీలకర్ర చంద్రమోళి అనుముల పోరి సైదులు అనుములపురి సైదులు మీసాల శ్రీను దళిత న్యాయవాదులు పాల్గొన్నారు.




# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ నర్సింహా శుక్రవారం జిల్లా కేంద్రంలో పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ పాటశాల జిల్లా పరిషత్ బాలికల, నెంబర్.2, అంజిలి స్కూల్ ల నందు కేంద్రాలు సందర్శించి నిర్వహణను పరిశీలించారు.పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు.విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని, ఎవ్వరూ కూడా అవకతవకలకు పాల్పడవద్దని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు రావాలని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు అన్నారు.ఎస్పి వెంట పట్టణ ఎస్సై ప్రవీణ్, బందోబస్తు సిబ్బంది ఉన్నారు.

# పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు. శుక్రవారం 10వ తరగతి పరీక్షలు జిల్లాలో 67 కేంద్రాలలో ప్రారంభం కాగా సూర్యాపేట పట్టణంలోని నెంబర్ టు గవర్నమెంట్ హైస్కూల్లో అలాగే జడ్పీ గర్ల్స్ హై స్కూల్ ను అదనపు కలెక్టర్ రాంబాబు తనిఖీ చేశారు. జిల్లాలో 11915 విద్యార్థులకు గాను 11890 విద్యార్థుల హాజరుకాగా 25 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. శుక్రవారం జరిగిన పరీక్షకు ఎటువంటి మాల్ ప్రాక్టీస్ చేయబడలేదని, పరీక్షలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# దుశర్ల సత్యనారాయణకు ఘన సన్మానం

మోతె..మార్చి21 ప్రభాతవార్త

...ప్రపంచ అటవీ దినోత్సవసందర్భంగా మండలం లోని రాఘవపురం గ్రామానికి చెందిన జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు సహజసిద్ధ అడవి సృష్టికర్త దుశర్ల సత్యనారాయణ ను మిస్ వరల్డ్ చేతుల మీదుగా శుక్రవారం హైదరాబాద్ లో ఘనంగా సన్మానించారు. తన 70 ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని అడవిగా మార్చి ఎన్నో జీవజాతులకు నిలయంగా మార్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్.ఎం. డోబ్రియాల్, డాక్టర్ సి. సువర్ణ,ప్రియాంక వర్గీస్, తదితరులు, పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ పై విస్తృతస్థాయిలో ప్రచారం చేపట్టాలి

**పురపాలక ముఖ్య కార్యదర్శి దాన కోషోర్**

*భువనగిరి, మార్చి 21 ప్రభాతవార్త :*



ఎల్ ఆర్ ఎస్ పథకంపై విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టాలని రాష్ట్ర మున్సిపల్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకొని రుసుము చెల్లించి.. రాయితీని పొందుతూ.. ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని, జిల్లాలో వేగంగా జరుగుతోన్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ కొనసాగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పురపాలక ముఖ్య కార్యదర్శి దాన కోషోర్ కు వివరించారు . అనంతరం అధికారుల తో కలెక్టర్ మాట్లడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులు 25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మార్చి 31లోగా రుసుము చెల్లించిప్లాట్లనుక్రమబద్ధీకరించుకోవాలి అన్నారు. అనధికార లే అవుట్ ప్లాట్లు, అనధికార లే అవుట్ లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణనుఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, చౌ టుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ లు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్**

*భువనగిరి రూరల్ మార్చి 21 ప్రభాతవార్త*



:పట్టణంలోని 8వ వార్డులో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు కేంద్రాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ప్రారంభించి మాట్లాడారు. కుల మతాలకతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దేశ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగ లేకపోయినా స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో స్థానిక శాసనసభ్యులు ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం నిరుద్యోగులకు వరమని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60 నుండి80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం గొప్ప అవకాశం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, గోపే శివ, ఎండి ఇష్తాకార్, సిరిపంగ నాగరాజు, కూర శివకుమార్, ఎండి అఖిల్, చందుపట్ల విశ్వేశ్వరరావు, కడారి నరేష్, బత్తుల బాబు, కూర నాగేందర్, మహిళా సంఘం సభ్యురాలు ఇట్టబోయిన పావని, ఇట్టబోయిన భాను తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యపూరితమైన శ్రీజయ ల్యాబ్‌ను శాశ్వతంగా మూసివేయాలని హైకోర్టును ఆశ్రయించిన రైతులు

*చౌటుప్పల్, మార్చి 21 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని శ్రీ జయ లాబరేటరీస్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమను శాత్వతంగా మూసివేయాలని కోరుతూ బాదిత రైతులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. పరిశ్రమ మూలంగా వెలువడుతున్న కాలుష్యం, పిసిబి అధికారుల నిర్లక్ష్యంపై అంతమ్మగూడెంకు చెందిన బాదిత రైతులు గుమ్మి దామోదర్‌రెడ్డి, గుమ్మి నరేందర్‌రెడ్డి, వస్పరి నర్సింహాలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా శుక్రవారం వాదనపలు జరిగినట్లు తెలియవచ్చింది. గత మూడు సం.రాలుగా గ్రామానికి చెందిన రైతులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేసినా కాలయాపన చేస్తూ వచ్చారని, శాశ్వతంగా మూసివేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించినట్లు బాదిత రైతులు తెలిపారు.

# విబికెను తొలగించాలని పిడికి ఫిర్యాదు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 21 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామ విబికెను తొలగించి అర్హులైన వారిని నియమించాలని జిల్లా పిడికి ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గడ్డం శంకరయ్య, కప్పల నరసింహా, బొల్లెపల్లి భిక్షం, మాజీ ఎంపిటిసి మంచాల జంగయ్య, గడ్డం యాదయ్య, ఎర్ర లక్ష్మయ్య, కొండూరు స్వామి, బైకని రాజు, గడ్డం అంజయ్య, తండ శ్రీను, శనిగల నరేష్ తదితరులున్నారు.

# దేవాలయకమిటీ నియామకపత్రంఅందజేత

*హుజూర్‌నగర్ రూరల్, మార్చి21, ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామంలో ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ నియామకపత్రాన్ని ఈవో కొండారెడి శుక్రవారం అభ్యర్థులకు అందజేశారు. దేవాదాయ ధర్మాద ాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు దేవాలయచైర్మన్ గా ఎల్లంశెట్టి మంగులు ఇతర సభ్యుల ఎంపిక జరిగినట్టుగా ఆయన తెలిపారు. దేవ ాలయంలో పూజలు జరిపి తదనంతరం ఎంపికైన సభ్యులకు పత్రాలను అందించారు. ఎంపికైన సభ్యులు ఏడాది పాటు ఆ పదవిలో కొనసాగుతారని ఈవో తెలిపారు . ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, కోఆప్షన్ మెంబర్ ఎమ్. దామోదరాచార్యులు, మాజీసర్పంచ్ అంజి రెడ్డి, రాఘవయ్య, ఈడ్పుగంటి వెంకటేశ్వర్లు, కాసర్ల వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

*చింతపల్లి, 21మార్చి, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌లో కొండపైన కొలువైఉన్న శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మండపారాధన, వేద విన్నపము , చక్రతీర్థం, తీర్థ ప్రసాద గోష్టి, రుద్రహోమం నిర్వహించారు. సాయంత్రం తులాభారం నిర్వహిం చ స్వామివార్లకు భక్తులు తులాభారం చేశారు. వెంకటేశ్వర స్వామికి ప్రాంగణంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి తిరుకళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అన్నప్రసాద వితరణ గావించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరె లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, వేణుగోపాల స్వామి ఆలయకమిటీ చైర్మన్ అంగిరేకుల లక్ష్మమ్మ గోపాల్, ఆలయ ట్రస్ట్ సభ్యులు , భక్తులు, వ్యాపారస్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పురోహితులు, వివిద పార్టీల నాయకులు, గ్రామస్తుల ం, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# రా ష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వ విద్యారంగానికి మొండి చెయ్యి

*చౌటుప్పల్, మార్చి 21 ప్రభాతవార్త*




ప్రభుత్వం విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్, తిగుళ్ల శ్రీనివాస్‌లు ఆరోపించారు. నిధుల కేటాయింపును నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించి నిర్వీర్యం చేయడం కోసం ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయడం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఏ మాత్రం సరిపోవని, విద్యా రంగాన్ని ఎలా బలోపేతం చేస్తారన్నారు. తక్షణం అధిక నిధులు కేటాయించి మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దోనూరి శ్రావణ్‌రెడ్డి, నాయకులు సాగర్, అజయ్, మల్లేశం, సాయి చందు, వరుణ్ తదితరులున్నారు

# ప్రశాంత ఎస్సెస్సీ వార్షిక పరీక్షలు ప్రారంభం

*చౌటుప్పల్, మార్చి 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షలు తొలి రోజు శుక్రవారం ప్రశాంతగా ముగిశాయి. పట్టణంలోని చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాల, తంగడపల్లి ఉన్నత పాఠశాల, మల్లికార్జున ఉన్నత పాఠశాల, అన్నా మెమోరియల్ స్కూల్, సాన్‌జాన్ స్కూల్, క్రిష్ణవేణి ఉన్నత పాఠశాల, టిజి.మోడల్ స్కూల్ లక్కారంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో 155కు గాను ఒక్కరు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు ఎంఇఓ గురువారావు తెలిపారు. ప్రరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశామని, ప్రశాంతంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

*చౌటుప్పల్, మార్చి 21 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మందోళ్లగూడెంలో నెలకొన్న నీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులుతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు పూర్తిగా అడుగటంటి పోయిన తరుణంలో తాగునీటి సమస్య వేసవిలో రోజు రోజుకు పెరుగుతందనాన్రు. ప్రభుత్వం స్పందించి వేసవిలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండె శ్రీశైలం, చెన్నబోయిన వెంటకేశం, బోరెం శ్రీనివాస్‌రెడ్డి, ఇట్టబోయిన శేఖర్, సప్పిడి రాఘవరెడ్డి, నీలయ్య, మంద బుచ్చిరెడిడ, బోరెం శ్యామ్‌సుందర్‌రెడ్డి, యాట మల్లేశం, పాపగల్ల శంకరయ్య, కస్తూరి నర్సింహా, అంజయ్య, లింగస్వామి, రాంనర్సయ్య, శంకరయ్య, గోపమ్మ తదితరులున్నారు.



## ముస్లింలకు పవిత్రమైన మాసం రంజాన్

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ మదీనా మసీద్ లో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కరిముల్లా జావిద్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదరభావం, ఆత్మీయ సహృద్భావాలను పరిమళింపజేస్తాయని పేర్కొన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో విశ్వశాంతికి ఆ అల్లాహ్ ను ప్రార్థించ డం జరుగుతుందని, పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని అభినందనీయం అన్నారు.కులమతాలకు అతీతంగా సూర్యాపేట మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. పవిత్ర దైవారాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి క్రమశిక్షణకు, దాతృత్వానికి రంజాన్ మాసం ఆలవాలం అన్నారు. మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి



సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవం అనుసరించిన మార్గంలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు అభి మోలానా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, గుణగంటి వంశీధర్,గోదాల రంగారెడ్డి,రాపర్తి శ్రీనివాస్,తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, అయుబ్ ఖాన్,సిద్దిక్, చిరివెళ్ల శబరి,చెంచల నిఖిల్ నాయుడు,బొడ్డు సాయి, మున్ను, బషీర్,గౌస్, సాజిత్,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హర్యానా గవర్నర్ కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

*బీబీనగర్, మార్చి 21 ప్రభాతవార్త:*



హైద్రాబాద్ లోని వాసవి క్లబ్ ప్రధాన కార్యాలయానికి శుక్రవారం హర్యాన రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేసిన సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అద్యక్షులు ఇరుకుల రామకృష్ణ,ఆర్యవైశ్య మహసభ యదాద్రి భువనగిరి జిల్లా అద్యక్షులు మల్లగారి శ్రీనివాస్,జిల్లా కోశాధికారి నోముల నవీన్ తదితరులు ఉన్నారు. సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన: ఆత్మకూరు(ఎం) మార్చి 21 ప్రభాతవార్త: మండలంలోని పల్లేర్ల గ్రామంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి శుక్రవారం సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామానికి ఎన్ఆర్ జిఎస్ రూ.15 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ సోలుపురం మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తండ నరసింహ గౌడ్, సోలిపురం నరసింహారెడ్డి, పెద్దగాన వెంకన్న, సామా నల్లారెడ్డి, వస్తుపుల ఎల్లయ్య, ముద్దసాని వెంకటేష్, బండి ఐలయ్య, అంబోజు మల్లేష్, లోడి రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వత్తిడిని వీడండి. .ప్రశాంతంగా పరీక్షలు రాయండి

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అదేశాల మేరకు 20వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, 25వ వార్డుకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డిలు పరీక్ష కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు శుభాభివందనాలు తెలియజేయడంతోపాటు ఎలాంటి ఒత్తిడి లేకుండా మానసిక ప్రశాంతతతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు పొందాలని అభిలాషించారు.వారి వెంట మొల్లాల అమృతారెడ్డి, గొట్టిముల లక్ష్మణ్, బెజ్జం నాగరాజు, శ్రీనివాస్, రాథోడ్, వెంకట్‌రెడ్డిలున్నారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీలకు శివ ఎంపిక

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*



అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ ఖోఖో పోటీలకు మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంగ్రామానికి చెందిన బచ్చలకూరి శివ ఎంపికయ్యారు. శుక్రవారం ఈ మేరు ఒక ప్రకటన విడుదల చేస్తూనల్లగొండ జిల్లా దేవరకొండ మండలం పడమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గాపనిచేస్తున్న శివ జనవరి నెలలో హైద్రాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి ఖోఖో ఎంపికలో జిల్లా తరుపునపాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలోజరిగే అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ పురుషుల ఖోఖో జట్టు తరుపునపాల్గొనున్నట్లు తెలిపారు

## ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*

ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు నిర్వహించాలనిమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిపరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలనిసూచించారు. మంచినీటి సౌకర్యంతో పాటు వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మెడికల్ అఫీసర్ తప్పని సరిగా అందుబాటులోఉండాలన్నారు. మాస్ కాపీంగ్‌కు పాల్పడకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అయన వెంట తహశీల్దార్ హరిబాబు, మండల విద్యాధికారి లావూరి బాలునాయక్‌లున్నారు.



## అందరి సహకారంతో శాంతిభద్రతకు కృషి చేస్తా

### -మిర్యాలగూడ టూటౌన్ సిఐ సోమనర్సయ్య

*మిర్యాలగూడ,మార్చి 21 ప్రభాతవార్త*



అందరి సహకారంతో టూటౌన్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానని మిర్యాలగూడ టూటౌన్ సిఐ జె.సోమనర్సయ్య అన్నారు. టూటౌన్ సిఐగా శుక్రవారం పదవీ బాధ్యతలను చేపట్టిన అనంతరం అయన మాట్లాడుతూ నల్లగొండ సిసిఎస్‌లో పనిచేసి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. టూటౌన్ స్టేషన్ పరిధిలోనేరాల నియంత్రణలో భాగంగా అనుమానస్పద వ్యక్తుల సంచారంపై సమాచారం అందించాలని కోరారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సిఐ పి.నాగార్జున బదిలీపై హైద్రాబాద్‌కు వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐకి ఎస్ఐ రాంబాబు, ఎఎస్ఐలు మట్టయ్య, పి.వెంకటేశ్వర్లు, చంద్రయ్య, సిబ్బంది మర్యాద పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ద్యానోత్సవం

*మాడుగులపల్లి, మార్చి 21*

మండల కేంద్రంలో ఈ నెల 27,28,29 తారీఖుల లో మూడు రోజుల పాటు ద్యానోత్సవం కార్యక్రమం ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమం ఉదయం ఎనమిది న్నర నుంచి తొమ్మిది న్నర నుంచి వరకు ఉంటుందని, ఇక్కడ ధ్యానం వలన కలిగే లాభాలు, ఆధ్యాత్మికత వలన కలిగే ప్రజనాలను వివరించ నున్నట్లు పూర్తిగా ఉచితమని ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగ పరచుకోవలసినది ,హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, రామచంద్ర మిషన్ నిర్వాహకులు, వెంకటా చారి, మిర్యాల చల్మరాజ్ లు తెలిపారు, పూర్తి వివరాల కొరకు 90309 08422 ను సంప్రదించగలరు.

## ఆపదవేళ ఆపన్నహస్తం

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి21,ప్రభాతవార*



:కొన్ని ఏళ్ల కిందట తమతో పాటు పాఠశాలలో చదువుకుని ఆపదలో ఉన్న జూనియర్ కి గ్రామంలోని స్నేహితులు ఆపన్నహస్తం అందించారు.మండలంలోని వేపలసింగారం మిట్టగూడెంకు చెందిన ఉల్లెందుల రాజేష్ డ్రైవర్ గా జీవనము కొనసాగిస్తున్నారు.ఈక్రమంలో కొంతకాలం నుంచి క్రోన్ స్ వ్యాధి తొ భాదపడుతూ చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన 2003 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు శుక్రవారం రాజేశ్ ఇంటికి వెళ్ళి పరామర్శించి రూ21వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కదిర నాగిరెడ్డి, సుధాకర్ ఒడ్డి,వెంకటచారి,అంజి,లెనిన్‌బాబు,వెంకటేశ్వర్లు,నర్సింహారెడ్డి,క్రాంతి కుమార్,రాము తదితరులుపాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

*నాగారం మార్చి 21 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామపంచాయతి లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం బస్టాండ్ లో చలివేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె.మారయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చడం కోసం ప్రయాణికుల సౌకర్యార్థ చలివేంద్ర ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి పి.కృష్ణకాంత్ ,పంచాయతీ కార్యదర్శి కొమ్ము అరుణ్ , మండల కార్యదర్శులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ అశయాలను సాధించాలి

### -రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లేష్

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన యోధుడు షహీద్ భగత్‌సింగ్ అశయాలు సాధించాలని సిఐటియూరాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. శుక్రవారం భగత్‌సింగ్ 94వ వర్ధంతిని పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లోఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేటి యువత చెడువ్యవసనాలకు బానిసలు కాకుండా భగత్‌సింగ్ చూపిన బాటలో పయనించాలన్నారు. అందరికి సమాన విద్య ఉపాధి కొరకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాలు నిరంతరం పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు రవినాయక్, నాయకులు పాండు, దేశిరాంనాయక్, సాంబనాయక్, పతాని శ్రీను, సైదానాయక్, జగన్‌నాయక్,తరుణ్, పవన్, ఘని, సైదులు, చందు, నుమాన్ తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా రెచ్చగొట్టే సమాచారం పోస్ట్ చేస్తే చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా ఎస్పీ నరసింహా జిల్లా పోలీస్ కార్యాలయం నందు శుక్రవారం వివిధ విభాగాలను తనిఖీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల సైబర్ సెక్యూరిటీ సెల్, ఐటి సెల్, కమాండర్ కంట్రోల్ సెంటర్, సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్లను పరిశీలించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయం నందు కమాండ్ కంట్రోల్ సెంటర్, ఐటి సెల్, సైబర్ సెక్యూరిటీ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్లను బలోపేతం చేశాం అన్నారు. ప్రతి సామాజిక మాధ్యమాలపై జిల్లా పోలీస్ శాఖ నిఘా పటిష్టం చేసింది అన్నారు. దీనికోసం పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని కేటాయించామని తెలిపినారు.సాంకేతిక పరిజ్ఞానం బాగా అభివృద్ధి చెందిన నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ కలిగి ఇంటర్నెట్ ఆధుబాటులో ఉన్నది, జీవన శైలిపై సోషల్ మీడియా ప్రభావం పెరిగిపోయినది, సమాచారాన్ని చేరవేసుకోవడానికి సామాజిక మద్యమాలు వాట్సఫ్, ఫెస్బుక్, ఇంస్టాగ్రామ్, ఎక్స్ ఇలా చాలా వేదుకలు అందుబాటులో ఉన్నాయి అని, వీటివల్ల లాబాలు, నష్టాలు ఉన్నాయి అన్నారు. ఫోన్, ఇంటర్నెట్ ఉంది కధా అని చాలా మంది యువత, ప్రజలు అవగాహన లేకుండా సోషల్ మీడియాలో అనవసరంగా అసభ్యకర పోస్టులను, ఇతరులను కించపరిచేలా సమాచారం పంపిస్తున్నారు, ఇధి ఇన్ఫర్మేషన్ టెక్నాలగి చట్టం ప్రకారం నేరం, చాలా మంది జైలుకు వెళ్ళిన సందర్భాలు ఉన్నాయని ఎస్పీ అన్నారు. , నకిలీ పత్రాలు, మార్ఫింగ్ చిత్రాలు, వీడియోలు వ్యాప్తికి చేయకూడదు అన్నారు. ఇలాంటి వాటికి పాల్పడితే



బారతీయ కొత్త న్యాయ చట్టాల ప్రకారం సమాచార సాంకేతికత చట్టం కింద కేసులు నమోదుచేయడం జరుగుతుంది. కేసు నేరం రుజువైనట్లయితే జైలుశిక్ష, జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఒకసారి ఇలాంటి కేసులో చిక్కుకుంటే చదువులు, ఉద్యోగాల నిమిత్తం విదేశాలకు వెళ్లేవారు పోలీసుల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రాన్ని (ఎన్వోసీ) పొందలేరు, ఉద్యోగాలు పొందడంలో, పై చదువుల విషయంలో సమస్యలు వస్తాయి. ఒక్కసారి కేసు నమోదైందంటే వారిపై పోలీసుల నిఘా ఉంటుంది. దీనివల్ల పిల్లల తల్లిదండ్రులకూ ఇబ్బందే. పిల్లలు ల ఫోన్ వాడితే తల్లిదండ్రులు నిఘా పెంచాలన్నారు.ఇంటర్నెట్ ను జ్ఞానాన్ని పొందడానికి సద్వినియోగం చేసుకోవాలి కానీ అవగాహన లోపం వల్ల సమస్యల్లో చిక్కుకోవద్దు అని ఎస్పీ కోరారు.ఎస్పి వెంట ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఆర్ ఐ నరసింహ, ఆర్ఎస్ఐలు రాజశేఖర్, సాయిరాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పాదకత పెంచేందుకు వాటర్ షెడ్ ప్రొగ్రాం దోహదం

**నీటికి నడక నేర్పింది వాటర్ షెడ్ : జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**ఫర్ ఏ డ్రాప్ మోర్ క్రాప్ నినాదంతో ప్రదాన మంత్రి కృషి సించాయ్ యోజన**

**పుట్టపాక నుంచి వాటర్ షెడ్ యాత్ర ప్రారంభం**

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 21 ప్రభాతవార్త

నీటికి నడక నేర్పింది వాటర్ షెడ్ కార్యక్రమాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విన్నూంగా చేపట్టిన వాటర్ షెడ్ యాత్రను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ప్రధాన మంత్రి కృషి సించాయ యోజన పథకంలో భాగంగా వాటర్ షెడ్ యాత్రను వాటర్ షెడ్ జాయింట్ కమిటషనర్ నరసింహులుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలెంగాణ రాష్ట్రంలో వర్షపాతం మీదనే ఆదారపడి వ్యవసాయం చేయడంతోనే వ్యవసాయం చేనే వారి సంఖ్య తగ్గుతూ వచ్చిందన్నారు. వర్షాలు పడిన సమయంలో నీటిని ఒడిసి పట్టి వర్షపాతం లేని సమయంలో బాధ్యతగా వాడుకోండంతో భూగర్భ జలాలను కాపాడుకోవచ్చుని, ఫర్ ఏ డ్రాప్ మోర్ క్రాప్ అనే నినాదంతో ప్రధాన మంత్రి సించాయి యోజన కార్యరకమంలో కేంద్ర ప్రభుత్వం మొదలు పెట్టిందని, రైతులను మించిన శాస్త్రవేత్త లేరన్నారు. నూతన విధానాలను పాటిస్తూ వ్యవసాయంలో కొత్త ప్రయోగాలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో భూగర్భ జలాలు మరింత పెరుగుతాయన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులను మించిన శాస్త్రవేత్తలు లేరని, నూతన విధానాలను పాటిస్తూ వ్యవసాయంలో కొత్త ప్రయోగాలు చేయాలని ఆయన సూచించారు. వాటర్ షెడ్ జాయింట్ కమిషనర్ నర్సింహులు మాట్లాడుతూ నీటిని పద్దితిగా వాడితే కరువును పారద్రోలవచ్చుని, ఐదు సం.రాలుగా సంస్థాన్‌నారాయణపురం మండలాన్ని కరువు రహిత మండలంగా తీర్చిదిద్దవచ్చున్నారు. రాష్ట్రంలో వర్షపాతం 914 మిల్లీ లీటర్లు కాగా సంస్థాన్‌నారాయణపురం మండలంలో కేవలం 540 మిల్లీ లీటర్లుగా మాత్రమే నమోదు అయ్యిందన్నారు. అంటే రాష్ట్ర వర్షపాతంలో కనీసం 40 శాతం కూడా మండలంలో నమోదు కాలేదన్నారు. అందుకే వాటర్ షెడ్‌యాత్ర కార్యక్రమంలో ఖండిత కందకాలు, సిసిటి, చెక్‌డ్యామ్స్, ఊట కుంటల నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నారాయణపురం




మండలంలో 22 మిటీర్ల లోపలకి భూగర్భ జలాలు పడిపోయాయని, వాటిని మూడు మీటర్ల లోకి తీసుకువచ్చేందుకు వాటర్ షెడ్ కార్యర్కమం దోహదపడుతుందన్నారు. ప్రజలంతా దీనికి సహకరించాలని కోరారు. రాజస్థాన్‌లోని జైస్మల్మేర్‌లో ఇదే పరిస్థితి ఉంటే వాటర్ షెడ్ కార్యమ్రకంతో భూగర్భ జలాలను పైకి తీసుకువచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వాటర్ షెడ్ కార్యరమకంలో భాగంగా రూ.1.38 కోట్లతో 281 మంది మమిళలకు ఎలాంటి వడ్డీ లేకుండా రూ.50 వేల చొప్పున రుణాన్ని ఇవ్వడం జరిగివందన్నారు. ఆరు తడి పంట సాగుతో భూగర్భ జలాలను కాపాడుకుని ఆర్ధిక పరిపుష్టి పొందవచ్చుని ఆయన సూచించారు. దేశ వ్యాప్తంగా వాటర్ షెడ్ య ఆత్ర జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు నాటారు. వాటర్ షెడ్ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.6 లక్షల వ్యయంతో చేపట్టిన చెక్‌డ్యామ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమంలో భాంగా విద్యార్థులకు నిర్వహించిన క్వీజ్ పోటీల్లో ప్రతిభ కనపర్చిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నాగిరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారిణి పద్మజారాణి, జిల్లా భూగర్భ జలశాఖ అధికారి జ్యోతికుమార్, తహశీల్దార్ కృష్ణ, ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, ఎంఇఓ నర్సింహారావు, ఎఓ వర్షిత, ఎపిఎం యాదయ్య, ఎపిఓ ప్రశాంతి, వాటర్ షెడ్ సభ్యులు తదితరులున్నారు.

# పరీక్షలను ప్రశాంతంగా రాయాలి

సూచనలు ఇచ్చి... సజావుగా అన్ని పరీక్ష లు జరిగే లా మానిటరింగ్ చేయాలన్నారు

## జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

భువనగిరి ,మార్చి 21 ప్రభాతవార్త :

పరీక్షలను ప్రశాంత వాతావరణంలో బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులను కోరారు . శుక్రవారం నుంచి పదవ తరగతి పరీక్ష లు ప్రారంభం అయిన నేపథ్యంలో భువనగిరి పట్టణం లోని గంజ్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. అన్ని గదులను కలెక్టర్ తిరిగి ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర మోలిక వసతులను క్షుణ్ణం గా పరిశీలించారు. పరీక్ష ల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కి పలు



# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

**-మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్**

మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త



ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు నిర్వహించాలనిమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిపరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలనిసూచించారు. మంచినీటి సౌకర్యంతో పాటు వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మెడికల్ అఫీసర్ తప్పని సరిగా అందుబాటులోఉండాలన్నారు. మాస్ కాపీంగ్‌కు పాల్పడకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అయన వెంట తహశీల్దార్ హరిబాబు, మండల విద్యాధికారి లావూరి బాలునాయక్‌లున్నారు.

# టాక్స్ చెల్లించని ప్రాపర్టీస్ సీజ్

**పది రోజుల్లో రూ.3కోట్ల వసూలుకు చర్యలు**

**-అస్తి పన్ను చెల్లించకుంటే అభివృద్ధికి దూరం**

**-మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్**

మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త



ప్రజలు అస్తి పన్ను చెల్లించకుంటే మిర్యాలగూడ మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వ 15వ ఫైనాన్స్ కమిషన్ నుండినిధులు సుమారు రూ.10 నుండి 15 కోట్లు రాకుండా పోతాయని, దీంతో అభివృద్ధి కుంటుపడుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం విలేకర్లసమావేశంలో అయన మాట్లాడుతూ గత ఏడాది మిర్యాలగూడ మున్సిపాలిటీకి 9కోట్ల అస్తి పన్ను వసూలు చేస్తే15వ ఫైనాన్స్ కమిషన్ నుండి నిధులు వచ్చాయన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 7 కోట్లు వసూలు చేశారని, కనీసంమరో 3కోట్లు వసూలు చేస్తే నిధులు రూ.10 కోట్ల నుండి 15 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉందని ప్రజలు అస్తి పన్నుచెల్లించకుంటే నిధులు రాపకుండా పోతాయని, దీంతో పట్టణ అభివృద్ధి నిలిచిపోతుందన్నారు. పన్నులు చెల్లించనివారు నీటి సరఫరా, పారిశుద్ధ్య, సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని అడిగే నైతిక హక్కు కోల్పోతారన్నారు. పన్నులు ప్రజలుఅర్థం చేసకొని పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో కమర్షియల్, సెమీ కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాపర్టీస్ బకాయిలను చెల్లించని డీ ఫాల్టర్స్ జాబితాను సిద్ధం చేసి మున్సిపల్ యంత్రాంగం జారీ చేసి రెడ్ నోటీస్‌లకు స్పందించని ప్రాపర్టీస్‌ను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ స్వయంగా వెళ్లి..మున్సిపల్ యంత్రాంగం, పోలీసుల సమక్షంలో సీజ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.3కోట్ల టాక్స్ వసూళ్లకు పదిరోజులే గడువుమిగిలి ఉందన్నారు. నోటీసులకు స్పందించని..పట్టణంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్, మదీనాకాంప్లెక్స్, యమహా షోరూంతోపాటు మొత్తం 10 ప్రాపర్టీస్ సీజ్ చేయడంతో పాటు రూ.14లక్షలు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఏవో శ్రీనివాస్‌శర్మ, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, తహశీల్దార్లు హరిబాబు, జవర్‌లాల్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.